PRGI NO : TGTEL/26/A2002
EDITOR: PEMBI MAHENDHAR

# నవగీతం

NAVAGEETAM DINAPATHRIKA
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 76 | పేజీలు : 8 | గురువారం 13 ఆగస్టు 2026 | వెల : 4/-






## పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా

- ప్రతిపక్షమే సభను అడ్డుకుంటోంది
- విపక్షాల ఆందోళనలపై స్పందించిన అమిత్ షా
- పార్లమెంట్‌లో చర్చకు సిద్ధమే అంటూ వెల్లడి

## మహిళా సంఘాలకు గోదాములు



- ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇప్పటి నుంచే కార్యాచరణ
- సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలు పాటించాలి: సీఎం
- ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- సమీక్షకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు

హైదరాబాద్

గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవెలియన్‌లో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకే సుందరిళ్ల, అన్నారం, మేడిగడ్డ - మిగతా3లో



## తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

- కుటుంబసభ్యులందరూ ఒకే చోట ఓటు వేసేలా మార్పులు
- పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ఎన్నికల కమిషన్ ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా 36,353 పోలింగ్ కేంద్రాలు ఖరారు
- పెరిగిన 368 పోలింగ్ కేంద్రాలు
- కుటుంబసభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ కేంద్రాలు 36,353కు పెరిగాయి. పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదించింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35,985 పోలింగ్ ఉన్నాయి. ఎస్ఐఆర్‌తో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా జరిగింది. ఒక కుటుంబంలోని సభ్యులందరూ - మిగతా3లో



## పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

- 13 మందిపై 20వేల పేజీలతో దిల్లీ కోర్టులో సీబీఐ ఛార్జ్‌షీట్
- ఛార్జిషీటులో ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం ఆశ్చర్యకరమన్న కోర్టు
- బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచిన


## జమిలి ఎన్నికలపై కోవింద్ కృషి

- 'జమిలి ఎన్నికలపై కోవింద్ గొప్ప సూచనలు చేశారు'
- మాజీ రాష్ట్రపతి బయోగ్రఫీని ఆవిష్కరించిన మోదీ
- రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథను ఆవిష్కరించిన ప్రధాని మోదీ
- యువత రీల్స్, సోషల్ మీడియా కంటెంట్‌కే పరిమితం కావొద్దన్న మోదీ
- నచ్చిన వారి జీవిత చరిత్రలను చదవాలని సూచన




## 'నీట్ పీజీ పరీక్ష కేంద్రం' మెసేజ్‌ల గందరగోళం

- రాష్ట్రంలోని విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లోని నగరాల పేర్లతో మెసేజ్‌లు
- సాంకేతిక లోపంతో తప్పు సమాచారం వెళ్లిందన్న ఎన్‌బీఈఎంఎస్




హైదరాబాద్

నీట్ పీజీ--2026 పరీక్ష రాసే వైద్య విద్యార్థులను జాతీయ వైద్య విజ్ఞాన పరీక్షల బోర్డు (ఎన్‌బీఈఎంఎస్) సాంకేతిక సమస్య గందరగోళానికి గురిచేసింది. ఆగస్టు 11న పరీక్ష కేంద్రం వివరాలను అభ్యర్థులకు తెలియజేయగా.. తెలంగాణకు చెందిన పలువురు విద్యార్థులకు ఇతర రాష్ట్రాల్లోని నగరాల పేర్లతో ఎస్ఎంఎస్‌లు, ఈ-మెయిల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. అయితే అధికారిక పోర్టల్‌లో అభ్యర్థి ఖాతాలోకి వెళ్లి పరిశీలించగా తెలంగాణలోనే పరీక్ష నగరం కేటాయించినట్టు కనిపించడంతో ఊపిరి పీల్చుకున్నారు. నీట్ పీజీ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 11న పరీక్ష రాసే 'నగరం'వివరాలను - మిగతా3లో



## నిరసనలు, నినాదాలతో సభ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు

- విపక్షాలకు ఓం బిర్లా హితవు
- ఆందోళన చేస్తున్న విపక్ష సభ్యులకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచన
- సభను సజావుగా నడిచేందుకు సహకరించాలని విజ్ఞప్తి

## 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్



- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణం
- నేడు భూమిపూజ చేయనున్న రేవంత్ రెడ్డి
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి రేపు భూమిపూజ
- కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల టవర్లకు నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం
- ఇళ్ల దరఖాస్తులకు ఈనెల 15 వరకు గడువు

హైదరాబాద్

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం భూమి పూజ చేయనున్నారు. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. క్యూర్ పరిధిలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్లతో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం చేపట్టనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులకు ఈ నెల 15 వరకు గడువు ఉంది. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ 7, 9 ఫేజ్‌లు, గోకుల్ ఫ్లాట్స్ మధ్యలో ఉన్న అత్యంత ప్రైమ్ లొకేషన్‌లో ఈ ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌ను నిర్మిస్తున్నారు. ఒక్కో టవర్‌కు రూ.10.80 కోట్ల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలోనే నాలుగింటికి రూ.43 కోట్లు ఖర్చు చేయనున్నారు. సంవత్సరంలోగా దీనికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని నిశ్చయంతో ఉన్నారు. మంగళవారం అధికారులు విడుదల చేసిన లేఅవుట్ ప్రకారం ఫేజ్ 1, 2 ఇందిరమ్మ ఇళ్లను ఒకే ప్రాంతంలో నిర్మించనున్నారు. రెండు టవర్లకు కలిపి 5.87 ఎకరాల భూమిని కేటాయించారు. ఫేజ్-1 కింద 480, ఫేజ్-2 - మిగతా3లో

## 'ప్రహార్' వ్యూహం దశలవారీ అమలు

- ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి ఈ వ్యూహం
- రాజ్యసభలో కొందరు ఎంపీలు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం



# జమిలి ఎన్నికలపై కోవింద్ కృషి

భారత మాజీ రాష్ట్రపతి రామ్?నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.



రాష్ట్రపతి పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా రామ్‌నాథ్ కోవింద్ విశ్రాంతి తీసుకోలేదని మోదీ ప్రశంసించారు. 'వన్ నేషన్- వన్ ఎలక్షన్' వంటి కీలక అంశాలపై ఆయన ఇప్పటికీ పనిచేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విధానంపై అవగాహన పెంచేందుకు కోవింద్ కృషి చేస్తున్నారని మోదీ అన్నారు. ఈ అంశంపై పరిష్కారం కనుగొనగలిగితే భారత ప్రజాస్వామ్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. తన ఆత్మకథలో కోవింద్ మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్‌తో తన అనుభవాలను కూడా వివరించారని మోదీ తెలిపారు. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య ప్రయాణంలోని వివిధ కోణాలను అర్థం చేసుకోవడానికి ఇలాంటి అనుభవాలు ఉపయోగపడతాయని అన్నారు.

**'రీల్స్ కాలంలో ఆత్మకథలు చదవాలి'**

ప్రస్తుతం రీల్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం ఎక్కువగా ఉందని ప్రధాని అన్నారు. ఇలాంటి సమయంలో ప్రతిదానికీ షార్ట్‌కట్ వెతకడం సరికాదని యువతకు సూచించారు. రైల్వే స్టేషన్లలో కనిపించే 'షార్ట్‌కట్స్ విల్ కట్ యూ షార్ట్' అనే హెచ్చరికను గుర్తుచేస్తూ, జీవితంలోనూ సులభమైన దారుల కోసం వెతకడం వల్ల ఎదుగుదల పరిమితమవుతుందని యువతకు వివరించారు. ఎవరి జీవిత ప్రయాణం నచ్చినా వారి ఆత్మకథను చదవాలని కోరారు. జీవితంలో ఎదురైన సవాళ్లు, వైఫల్యాలు, విజయాల గురించి తెలుసుకోవడం ద్వారా ఎంతో నేర్చుకోవచ్చని పేర్కొన్నారు. పుస్తక పఠనం యువత ఆలోచనా విధానాన్ని విస్తృతం చేస్తుందని సూచించారు.

**కోవింద్ నిరాడంబరతకు మోదీ ప్రశంస**

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నిరాడంబరత, భారతీయ సాంస్కృతిక విలువల పట్ల ఆయనకున్న గౌరవాన్ని ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రధానిగా తాను కోవింద్‌ను కలిసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ప్రోటోకాల్‌కు పరిమితం కాకుండా కోవింద్ తనతో ఆత్మీయంగా మాట్లాడేవారని మోదీ తెలిపారు. ప్రధానమంత్రి కారులో వెళ్లే సమయంలో ఆయన స్వయంగా కారు తలుపు వరకు వచ్చి వీడ్కోలు పలికేవారని గుర్తుచేశారు. అలా చేయవద్దని తాను పలుమార్లు చెప్పినా.. కోవింద్ తన నిరాడంబరతను మాత్రం విడిచిపెట్టలేదని అన్నారు.

# 'ప్రహార్' వ్యూహం దశలవారీ అమలు

భారతదేశపు మొట్టమొదటి సమగ్ర జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం 'ప్రహార్' వ్యూహాన్ని దశలవారీగా, ప్రగతిశీల పద్ధతిలో అమలు చేయడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి కేంద్రం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్‌ఏ) బుధవారం పార్లమెంటుకు చెప్పింది. ఉగ్రవాద కార్యకలాపాలు, తీవ్రవాదాన్ని నిరోధించడానికి, ఎదుర్కోవడానికి ఈ వ్యూహం ప్రభుత్వ, సమాజ సమగ్ర విధానాలతో ఒక జాతీయ ఉగ్రవాద నిరోధక ఫ్రేమ్?వర్క్?ను అందిస్తుందని వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23న ఆవిష్కరించిన ఈ 'ప్రహార్' వ్యూహం ఏడు ముఖ్యమైన అంశాలపై ఆధారపడి ఉందని కేంద్ర హోంశాఖ తెలిపింది. రాజ్యసభలో కొందరు ఎంపీలు అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (వీశీా) నిత్యానంద్ రాయ్ సమాధానమిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. భారత పౌరులు, ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉగ్రవాద దాడులను నివారించడం, ఎదురయ్యే ముప్పునకు తగినట్లుగా, వేగంగా ప్రతిస్పందించడం, ప్రభుత్వ యంత్రాలను సమన్వయం చేయడానికి అంతర్గత సామర్థ్యాలను పెంపొందించడం, ముప్పులను తగ్గించేందుకు మానవ హక్కులు, 'చట్టబద్ధమైన పాలన' పాటించడం, తీవ్రవాద అనుకూల పరిస్థితులను తగ్గించడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారం, మొత్తం సమాజ భాగస్వామ్యం ద్వారా ఉగ్రవాద ప్రభావాల నుంచి త్వరగా కోలుకునేలా చేయడం ఉంటాయని అందులో పేర్కొన్నారు.




"ప్రహార్ ముఖ్యంగా ఏడు మూలస్తంభాల వ్యూహంపై నిర్మించిన సమగ్రమైన, నిఘా ఆధారిత క్రియాశీలక ఫ్రేమ్?వర్క్? ద్వారా అన్ని ఉగ్రవాద నిరోధక లక్ష్యాలను పరిష్కరిస్తుంది. ఇది మల్టీ ఏజెన్సీ సెంటర్ (హీూజ) ద్వారా రియల్ టైమ్? నిఘా సమాచార భాగస్వామ్యాన్ని అధికారికం చేయడం, కీలక మౌలిక సదుపాయాలను భద్రపరచడం, రాష్ట్ర ఏజెన్సీలు/పోలీసులు, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (చీూ+) వంటి ప్రత్యేక కేంద్ర దళాల మధ్య వేగవంతమైన, సమన్వయంతో కూడిన కమాండ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. ఫలితంగా భారతదేశాన్ని ప్రతిచర్యాత్మక భద్రతా వైఖరి నుంచి క్రియాశీలక సిద్ధాంతానికి మారుస్తుంది. 'ప్రహార్' అత్యాధునిక సాంకేతికతను అనుసంధానిస్తుంది. చట్టబద్ధ పాలన, మానవ హక్కులను కచ్చితంగా సమర్థిస్తుంది. ఉగ్రవాద వ్యవస్థ నిర్మూలనకు సమాజ సహకారంతో కూడిన తీవ్రవాద నిరోధక మాడ్యూళ్లను అమలు చేస్తుంది. ఇది క్రిప్టో వాలెట్‌లను గుర్తించడం, డార్క్ వెబ్ క్రౌడ్‌సోర్సింగ్‌ను అడ్డుకోవడం, కేంద్ర ఏజెన్సీల ద్వారా ఆస్తులను జప్తు చేసి ఉగ్రవాద నిధులను కూడా అడ్డుకుంటుంది. ఈ వ్యూహం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. సరిహద్దుల గుండా జరిగే ప్రభుత్వ-ప్రాయోజిత ఉగ్రవాద నిధుల నెట్‌వర్క్‌లను అడ్డుకోవడానికి అంతర్జాతీయ ఒప్పందాలను ఉపయోగిస్తుంది. 'ప్రహార్' వ్యూహాన్ని దశలవారీగా ప్రగతిశీల పద్ధతిలో అమలు చేయడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విధానం తక్షణ సంస్థాగత, వ్యవస్థల ఏకీకరణకు ప్రాధాన్యం ఇస్తుంది. అదే సమయంలో బహుళ అంచెల పర్యవేక్షణ యంత్రాంగాల ఫ్రేమ్?వర్క్? ద్వారా పనితీరు ఫలితాలను క్షుణ్ణంగా అంచనా వేస్తుంది."

**ఎన్‌ఐఏ ఆధ్వర్యంలో వార్షిక 'ఉగ్రవాద వ్యతిరేక సదస్సు'**

సాధారణ పర్యవేక్షణకు అదనంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఐఏ వార్షిక 'ఉగ్రవాద వ్యతిరేక సదస్సు నిర్వహించడం కూడా అటువంటి ఒక యంత్రాంగమేనని సహాయ మంత్రి నిత్యానంద రాయ్? తెలిపారు. ఇది చట్ట అమలు సంస్థలు, నిఘా సంస్థలు, భద్రతా దళాలు, విధాన రూపకర్తలు, న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి దేశ ఉగ్రవాద నిరోధక వ్యూహాన్ని సమీక్ష, బలోపేతానికి ఇది ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తుందని మంత్రి వివరించారు.

# పార్లమెంట్‌లో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతా

పార్లమెంటులో విపక్షాల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. జులై 20న సీజేపీ ఇచ్చిన సంసద్ చలో పిలుపు సందర్భంగా విద్యార్థులపై పోలీసుల దమనకాండను నిరసిస్తూ విపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభ కార్యక్రమాలను అడ్డుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన అమిత్‌షా ప్రతిపక్షాలు స్పీకర్ లేఖ రాస్తే చర్చకు సిద్ధమన్నారు. పార్లమెంటు నిబంధనల మేరకు చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. అందువల్ల సభలో చర్చ జరగాలా? లేక రచ్చ చేయాలా? అనేది ప్రతిపక్షాలే తేల్చుకోవాలని అమిత్ షా సూచించారు.

పార్లమెంట్ ఆవరణలో విలేకరులతో మాట్లాడిన అమిత్ షా, సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి తాను నిరంతరం పార్లమెంట్‌కు వస్తూ తన ఛాంబర్‌లోనే ఉంటున్నానని తెలిపారు. అయితే ప్రతిపక్షాలు ఉభయ సభలను సజావుగా సాగనివ్వకపోతే తాను సభలోకి వెళ్లి ఏం చేయగలనని ప్రశ్నించారు. నీట్ అంశంపై విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ప్రతి విషయంపైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తుచేశారు. చర్చకు ఒక సమయం నిర్ణయించాల్సి ఉందని, అందుకు ప్రతిపక్షాలు సిద్ధపడాలని అమిత్ షా అన్నారు.

"నేను వార్తా ఛానెళ్ల ద్వారా ప్రతిపక్షాలకు తెలియజేయాలనుకుంటున్నాను. మీరు (ప్రతిపక్షాలు) మధ్యాహ్నం 2గంటల లోపు స్పీకర్‌కు ఒక లేఖ రాసి ఇవ్వండి. మధ్యాహ్నం 3గంటల నుంచి చర్చను ప్రారంభిస్తాం. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు నేను అన్ని విషయాలకు సంబంధించి సమాధానం ఇస్తాను. పార్లమెంటులో చర్చించడానికి కొన్ని నిర్దిష్టమైన నియమాలు, పద్ధతులు ఉన్నాయి. పైపైన చర్చ జరపటం సాధ్యంకాదు. బహుశా అది మీ(ప్రతిపక్షాల) పద్ధతి కావొచ్చు. కానీ పార్లమెంటరీ పద్ధతి మాత్రం అది కాదు. స్పీకర్ అనుమతిస్తే ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా రద్దు చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు నేను చర్చకు సిద్ధంగా ఉన్నాను."




**దీనిపై సుదీర్ఘంగా చర్చ జరగాలి**

నీట్ పేపర్ లీక్ వంటి తీవ్రమైన అంశంపై కేవలం ఒక ప్రకటన చేయాలని కోరడం సరైన పార్లమెంటరీ విధానం కాదని అమిత్ షా అన్నారు. పార్లమెంట్‌లో ఇలాంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరగాల్సి ఉంటుందని తెలిపారు.

ప్రతిపక్షాలు స్పీకర్‌కు లేఖ ఇస్తే బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచే చర్చ ప్రారంభించేందుకు సిద్ధమని చెప్పారు. అవసరమైతే బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు చర్చ కొనసాగించవచ్చని, గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నానని తెలిపారు. స్పీకర్ అనుమతిస్తే ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా వాయిదా వేసి చర్చ కొనసాగించడానికి అభ్యంతరం లేదన్నారు. చర్చ జరిగినంతసేపు తానే స్వయంగా సభలో కూర్చుంటానని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశాన్ని నమోదు చేసుకుని, వాటన్నింటికీ సమాధానాలు ఇస్తానని తెలిపారు. తద్వారా నీట్ వివాదంపై దేశ ప్రజలకు పూర్తి స్పష్టత వస్తుందని అన్నారు.

"చర్చలో పాల్గొనాలా లేక సభలో గందరగోళం సృష్టించాలా అనేది ప్రతిపక్షాలే నిర్ణయించుకోవాలి" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తీవ్రమైన అంశాలపై పార్లమెంటరీ నిబంధనలకు అనుగుణంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ప్రకటన చేయాలని డిమాండ్ చేయడం వల్ల సమస్యకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలు, ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలు, విద్యార్థుల ఆందోళనలు, నిరసనకారులపై పోలీసుల చర్యల అంశాలపై ప్రభుత్వం నుంచి సమాధానాలు కోరుతూ ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో ఆందోళన చేస్తున్నాయి. ఈ వ్యవహారం కారణంగా పార్లమెంట్ కార్యకలాపాలకు పలుమార్లు అంతరాయం ఏర్పడింది.

## పార్లమెంటులో అమిత్ షా ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షం సిద్ధంగా లేదు

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. పార్లమెంట్?లో అమిత్ షా ఇచ్చే ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షాలు సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. జులై 20న జరిగిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయమని, కాల్పులు జరపమని ఆదేశాలు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. ఒకవేళ ఆ ఆదేశాలు ఇచ్చింది అమిత్ షానే అయితే, వెంటనే ఆయన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా హోం మంత్రి సభలో కనిపించడం లేదని, సభను ఎదుర్కొనేందుకు ఆయనకు ధైర్యం లేదని ఆరోపించారు. బుధవారం పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. విద్యార్థులపై ఎవరు కాల్పులు జరిపారు మేకులు ఉన్న లాఠీలతో విద్యార్థులను కొట్టాలని ఎవరు ఆదేశించారు ఒక విద్యార్థి కంటి చూపు పోయేలా ఎవరు చేశారు విద్యార్థులపై కాల్పులు జరపమని అమిత్ షా ఆదేశించారా ఒకవేళ ఆయన అలా చేసి ఉంటే, అందుకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. అలా చేయకపోతే, ఆయన అసమర్థుడు కాబట్టి రాజీనామా చేయాలి."

ఇదిలా ఉండగా, విద్యార్థుల ఆందోళనలు సహా అన్నిఅంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అమిత్ షా ఇదివరకే తెలిపారు. సభను సాగనివ్వాలని ప్రతిపక్షాలకు సూచించారు. ప్రతిపక్షాలు స్పీకర్ ఓంబిర్లాకు నోటీసు ఇస్తే చర్చకు సిద్ధమన్నారు. పార్లమెంటు నిబంధనల మేరకు చర్చ జరగాలని ప్రభుత్వం కోరుకుంటోందని తెలిపారు. సభలో చర్చ జరగాలా? లేక రచ్చ చేయాలా? అనేది ప్రతిపక్షాలే తేల్చుకోవాలని అమిత్ షా సూచించారు.

మరోవైపు, అయోధ్య రామమందిర విరాళాల విషయంపై పార్లమెంట్?లో సమాధానం చెప్పడానికి ప్రభుత్వం నిరాకరిస్తోందని కాంగ్రెస్? ఎంపీ ప్రియాంక గాంధీ ఆరోపించారు. దాని రాష్ట్ర అంశంగా ప్రభుత్వం చెబుతోందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు రామాలయం అంశాన్ని వాడుకుని బీజేపీ రాజకీయంగా లాభం పొందిందని ధ్వజమెత్తారు. బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రామ మందిరాన్ని ప్రారంభించారు. ఆయన ఒక రాష్ట్రానికి కాదు, దేశానికి ప్రధానమంత్రి. దేశం నలుమూలల నుంచి ప్రజలు ప్రారంభోత్సవానికి వచ్చారు. ఎంతో మంది ప్రజలు రామాలయం కోసమని చెప్పడంతో పేద ప్రజలు విరాళాలు ఇచ్చారు.

## నిరసనలు, నినాదాలతో సభ ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు'



నిరసనలు చేపట్టడం, నినాదాలు చేయడం ద్వారా లోక్‌సభ ప్రతిష్ఠను దెబ్బతీయడం సమంజసం కాదని లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా హితవు పలికారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు పార్లమెంట్ వేదికగా ఉందని, సభ్యులు తమ అభిప్రాయాలను సభలో వ్యక్తం చేయాలని సూచించారు. ప్రతిపక్షం, అధికారపక్షం ఆలోచనలు, విధానాలు వేర్వేరుగా ఉండొచ్చని, కానీ దేశ ప్రజలు మాత్రం పార్లమెంట్ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నారని అన్నారు. బుధవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే విపక్ష సభ్యులు తమ డిమాండ్లపై నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా వారిని ఉద్దేశించి మాట్లాడారు. సభను పనిచేయనివ్వాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం సమావేశాలు ప్రారంభమైన తర్వాత స్పీకర్ విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించారు. దీంతో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో స్పీకర్ లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. దీంతో బుధవారం ప్రశ్నోత్తరాల సమయం మూడు నిమిషాలకంటే తక్కువ వ్యవధికే పరిమితమైంది. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రభుత్వాన్ని వివిధ అంశాలపై ప్రశ్నించి సమాధానాలు పొందాల్సి ఉండగా, నిరసనల కారణంగా ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. జులై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రోజూ ఏదొక అంశంపై ప్రతిపక్షం, ప్రభుత్వానికి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా ప్రశ్నోత్తరాల సమయం పూర్తిస్థాయిలో కొనసాగలేదు. ఇలా జరగడం ఇది 18వ రోజు.

## పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

నీట్- యూజీ పేపర్ లీక్ కేసులో సీబీఐ దాఖలు చేసిన అభియోగపత్రాన్ని ఢిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. 13 మంది నిందితులపై దర్యాప్తు సంస్థ సమర్పించిన ఛార్జ్‌షీట్‌ను ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అజయ్ గుప్తా పరిశీలించారు. పేపర్ లీక్‌లపై విచారణకు ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ కోర్టులో ఇటీవలే సీబీఐ తుది ఛార్జ్ షీట్‌ను వేసింది. 13 మంది నిందితులపై 20వేల పేజీలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. పబ్లిక్ ఎగ్జామినేషన్ చట్టం, 2024 కింద నిందితులపై సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. అభియోగాలపై గురువారం నుంచి వాదనలు వింటామని న్యాయస్థానం తెలిపింది. 360 మంది సాక్షులు, 422 డాక్యుమెంట్లు, 43 భౌతిక సాక్ష్యాలను అభియోగపత్రంలో పొందుపర్చినట్లు సీబీఐ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా మీడియా ప్రచురిస్తున్న పేర్లలో కొందరు సాక్షులు మైనర్లు ఉండొచ్చని ఛార్జిషీటులోని కొన్ని భాగాలను పత్రికల్లో నిరంతరం ప్రచురిస్తున్నారని కోర్టుకు సీబీఐ తెలియజేసింది. అయితే, ఈ కేసులో సాక్షుల పేర్లను మీడియా ప్రచురించడంపై న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టులో ఇంకా చెప్పనివి, ప్రస్తుతం ఛార్జిషీటులో భాగంగా ఉన్నవి మీడియాలో బహిర్గతం కావడం ఆశ్చర్యకరమని కోర్టు పేర్కొంది. బాధ్యతాయుతమైన మీడియా ఇలాంటి పనులు చేయకుండా ఉండాలని సూచించింది.




**పేపర్ లీక్‌ను అరికట్టడానికే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు**

ఇదిలా ఉండగా, పేపర్ లీక్ వ్యవహారంపై ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. పరీక్ష పత్రాల లీకేజీని అరికట్టడానికి, అలాగే లీకేజీ బాధ్యులకు త్వరితగతిన శిక్ష పడేలా చూసేందుకు ఈ ఫాస్ట్?ట్రాక్? కోర్టులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కేసుల విచారణలో జాప్యం జరగకుండా, రోజువారీ ప్రాతిపదికన విచారణ జరిపేలా చర్యలు తీసుకోనున్నారు. అలాగే, 2 నుంచి 3 నెలల లోపే కేసుకు సంబంధించిన తీర్పులు ఇచ్చేలా ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పరీక్షల్లో అవకతవకలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'కు కూడా ఇటీవల లోక్‌సభ ఆమోదం లభించింది. ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త సవరణలు తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఈ కేసులో దోషులుగా నిర్ధరణ అయితే, గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అలాగే, రూ.10కోట్ల వరకు భారీ జరిమానా విధిస్తారు.

**ప్రత్యేక టాస్క్‌ఫోర్స్**

ఇక, పేపర్ లీక్‌లను అరికట్టడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లాగే, ప్రత్యేక టాస్క్? ఫోర్స్?ను ఏర్పాటు చేస్తున్నట్లు కూడా కేంద్ర ప్రభుత్వం ఇదివరకే తెలిపింది. పరీక్షా విధానంలో సంస్కరణలపై సిఫార్సులకు ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని నేతృత్వంలో హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు మోదీ ప్రకటించారు. ఇందుకోసం అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత భవిష్యత్తుకు హాని చేయాలని చూసేవారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని, యువత సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు. అయితే, ప్రత్యేక టాస్క్?ఫోర్స్? కోసం ఏర్పాటు చేసిన కమిటీ, ప్రధానంగా పరీక్షల సంస్కరణలపై దృష్టి సారిస్తుంది. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీలో నందన్ నీలేకనితో పాటు ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్, ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ డైరెక్టర్ తపన్ డేకా, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ వి. కామకోటి, కేంద్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి అనితా కర్వాల్, లాజిస్టిక్స్, పరిపాలనా నిపుణుడు అమృత్ లాల్ మీనా సభ్యులుగా ఉన్నారు.

## త్వరలోనే జంతర్ మంతర్ సీజన్- 2 ప్రారంభం

**సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే**

విద్యార్థుల నిరసన తరహాలోనే మరో నిరసన కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఆయన 'జంతర్ మంతర్ సీజన్- 2'గా అభివర్ణించారు. ఢిల్లీలో తమ వాలంటీర్ల సమావేశం కోసం వేదికను వెతకడంలో సీజేపీ ఇబ్బందులు ఎదుర్కొందని తెలిపారు. చాలా మంది హాల్ యజమానులు పైస్థాయి నుంచి ఒత్తిడి ఉందని చెప్పి తమకు వేదికను ఇచ్చేందుకు నిరాకరించారని ఆరోపించారు. ఈ బెదిరింపుల వెనుక బీజేపీ హస్తం ఉందని విమర్శించారు. ఇటువంటి చర్యలు సీజేపీని ఏమాత్రం భయపెట్టలేవని స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన బహిరంగ సమావేశంలో ఈ మేరకు అభిజీత్ దీప్కే వ్యాఖ్యానించారు. "'జంతర్ మంతర్ సీజన్- 2' ఎప్పుడు మొదలవుతుందని చాలా మంది ఇన్‌స్టాగ్రామ్‌లో అడుగుతున్నారు. వారికి నేను చెప్పేది ఒక్కటే- 'జంతర్ మంతర్ సీజన్- 2' చాలా త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ రోజు ఢిల్లీలో మా వాలంటీర్ల సమావేశాన్ని నిర్వహించాలని అనుకున్నాం. దాని కోసం హాల్ వెతికినా ఎవరూ అద్దెకు ఇవ్వలేదు. చాలా మంది హాల్ యజమానులు పైస్థాయి నుంచి ఒత్తిడి ఉందని చెబుతున్నారు. చివరికి ఒక హాల్ దొరికింది. అయితే ఆ యజమానికి ఈ రోజు ఉదయం బెదిరింపులు వచ్చాయి. సీజేపీ సమావేశాన్ని ఇక్కడ జరగనిస్తే వారిని (హాల్ యజమానులను) తలకిందులుగా వేలాడదీస్తామని బెదిరించారు. ఈ బెదిరింపుల వెనుక బీజేపీ ఉంది. ఇదంతా బీజేపీయే చేస్తోంది. దేశంలోని యువతను చూసి కమలం పార్టీ భయపడుతోంది. ఆ పార్టీ నేతల మాటలు, చేతలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇలాంటి చర్యలతో మమ్మల్ని భయపెట్టవచ్చని వారు అనుకుంటే అది పొరపాటే. ఇటువంటి చర్యలకు మేం అస్సలు భయపడం. "

**బీజేపీపై ఫైర్**

కమలం పార్టీపై ఢిల్లీ వేదికగా సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే మరోసారి ఘాటు విమర్శలు చేశారు. తాము పాఠశాలల బాగు గురించి మాట్లాడుతున్నందున గందరగోళం సృష్టించడానికి బయటి వ్యక్తులను ఇక్కడికి పంపారని ఆరోపించారు. బీజేపీకి విద్య విషయంలోనే సమస్య ఉందని మండిపడ్డారు. అసలు సీజేపీ సమావేశం వద్ద గందరగోళం సృష్టించడానికి వచ్చిన వ్యక్తి ఎవరో తమకు తెలియదన్నారు.

# మహిళా సంఘాలకు గోదాములు

-మొదటిపేజీ తరువాయి

బ్యారేజీల్లో నీరు నిల్వ చేయడం లేదన్నారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీలోనూ అనేక లోపాలు ఉన్నట్లు తేలిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పగా, మూడు బ్యారేజీల విషయంలో ఎన్డీఎస్ఏను సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి చిన్న చిన్న సమస్యలుంటే వాటి పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం సూచించారు.

పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాల్లోని కొన్ని వ్యవసాయ భూములకు పెండింగులో ఉన్న పరిహారం వెంటనే చెల్లించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించి వాస్తవ నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సీఎం సూచించారు. ఈ పనులు పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్‌ను నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు.

"నీటిపారుదల శాఖపై నిర్వహించిన సమీక్షలో పాల్గొని ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో చర్చించాను. పెండింగ్ పనులను వేగవంతం చేయడంతో పాటు, నీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించాను. రైతులకు సాగునీరు అందేలా, ప్రతి ఎకరాకు నీటి భరోసా కల్పించే దిశగా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించాను. తెలంగాణ రైతాంగానికి సాగునీటి భద్రత కల్పిస్తూ, రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం"



**ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తే చర్యలు తీసుకుంటాం**

మిల్లర్ల నుంచి ధాన్యం బకాయిలు వసూలు చేయాల్సిందేనని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం బకాయిల విలువకు సమానమైన సొమ్ము వసూలు చేయాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నడిపే వారితో సానుకూలంగా ఉంటామని, ఉద్దేశపూర్వకంగా ఎగవేస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని సీఎం హెచ్చరించారు.

గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలకు అవకాశం ఇచ్చి, తిరిగి ఆ తప్పును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తోందని సీఎం మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూలులో కొంత పురోగతి ఉందన్న సీఎం, ప్రతీ ధాన్యం గింజకు సంబంధించిన బకాయి వసూలు చేయాల్సిందేనన్నారు. బకాయిల వసూలు కోసం విధివిధానాలు రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విధివిధానాలపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలన్నారు.

**మహిళా సంఘాలకు గోదాములు**

మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నందున ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చే నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్ నిర్మాణాలను పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలకు సైలో బ్యాగ్ నిర్మాణాల కోసం నియోజకవర్గానికి 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయిస్తామని సీఎం తెలిపారు. దీనిపై రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. మార్కెట్‌లో ఉన్న గోడౌన్‌లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మహిళ సంఘాలకు గోదాములు నిర్మించాలన్న సీఎం, పైలట్ ప్రాజెక్టుగా 5 నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు గోదాములు నిర్మించాలన్నారు. వీబీ జీ రామ్‌జీలో ఫ్లాట్‌పాంల నిర్మాణానికి అవకాశం ఉన్నందున, విశాలమైన ఫ్లాట్‌పాంలు నిర్మించి జర్మన్ టెంట్లతో ధాన్యం నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రైవేటు గోదాములు, ధాన్యం నిల్వకు ఉపయోగపడే కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి ధాన్యం నిల్వకు లీజుకు తీసుకోవాలని సీఎం సూచించారు. సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు శేషాద్రి, స్టీఫెన్ రవీంద్ర, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధి తూడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మందుల విక్రయాల్లో మెడికల్ దుకాణాల ఇష్టారాజ్యం

# అర్హత లేని వారే ఎక్కువ!

ఆరోగ్యం బాగుపడాలంటే ఔషధాలను నిర్ణీత మోతాదులో తగిన సందర్భాల్లో వినియోగించాలి. శిక్షణ పొందిన వైద్యుల సిఫార్సుకు అనుగుణంగా ఇది ఉండాలి. కానీ కొన్ని మందుల దుకాణాల్లో అమ్మకాలు ఇష్టారీతిన సాగుతున్నాయి. మందుల దుకాణంలో ఫార్మసిస్టు ఉండాలనేది నిబంధన. కానీ చాలావరకు ఇది అమలవడం లేదు. ఫార్మసీ పూర్తిచేసిన వారి సర్టిఫికేట్ ఉపయోగించి, ఇతర వ్యక్తులు దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. మందుల అమ్మకాలను హెచ్?-1 రిజిస్టర్లలో నమోదు చేయాలన్న విషయాన్నీ విస్మరిస్తున్నారు. గడువు దగ్గరపడిన మందులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ తొలగిస్తూ ఉండాలి. ఆర్ఎంపీలు చెప్పారనో, తెలిసిన వారు అడిగారనో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో మందుల విక్రయాలు జరుగుతున్నాయి. మరోవైపు గర్భవిచ్ఛిత్తి మందులను గుట్టుగా విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. డాక్టర్ల సిఫార్సుకు అనుగుణంగానే యాంటీబయాటిక్? మందులు వాడాలి. కానీ కొందరు అత్యుత్సాహంతో నేరుగా వాటిని వాడుతున్నారు. దీంతో భవిష్యత్తులో అనారోగ్య సమస్యలొస్తాయి. అమ్మకాల సమయంలో కఠినంగా ఉండాల్సిన వ్యక్తులూ దాన్ని పట్టించుకోవడం లేదు.



**వ్యాపారంలో లాభాల కోసం ఇలా**

'మా వాళ్లకు రెండు రోజులుగా జ్వరం. ఒంటి నొప్పులు, ఏవైనా మందులివ్వండి' అంటూ మందుల దుకాణాలకు వెళ్తే అక్కడున్న వ్యక్తులు మందులను ఇచ్చేస్తున్నారు. అంతేకాదు వాటిని ఎలా వాడాలో చెప్పేస్తున్నారు. అలాగని వారేం శిక్షణ పొందినవారు కాదు. అనుభవంతోనే అలా చేసేస్తున్నారు. అది విషజ్వరమా, ఇంకేదైనా తీవ్రత ఉన్న అనారోగ్య సమస్యనా అని తెలుసుకోకుండా, ఎటువంటి పరీక్షలు లేకుండానే మందులు ఇచ్చేస్తారు. కొన్ని సందర్భాల్లో వీరిచ్చే మందులతో ఫలితం ఉండదు. పైపెచ్చు పరిస్థితి ఇంకాస్త తీవ్రమయ్యే అవకాశమూ లేకపోలేదు. కానీ, కొన్ని దుకాణాల్లో ఇవేవీ పట్టించుకోవడం లేదు. నేరుగా వెళ్లి అడిగినా, తెల్ల కాగితంపై రాసుకొని వెళ్లినా మందులు ఇచ్చేస్తున్నారు. గిరాకీ వచ్చింది, లాభం మిగులుతుందన్న భావనతోనే ఇలా వ్యవహరిస్తున్నారు.

మెడికల్ హోల్‌సేల్, రిటైల్ మందుల దుకాణాలు, ఏజెన్సీల్లో క్రమం తప్పకుండా తనిఖీలు చేపడుతూ అమ్మకాలను పర్యవేక్షించడం, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడం ఔషద నియంత్రణ శాఖ బాధ్యత. ఆదిలాబాద్? జిల్లాలో శాఖ పనితీరు విమర్శలకు కారణమవుతోంది. కేవలం ఇలా ఆరోపణలొచ్చినప్పుడు మినహా మిగతా సందర్భాల్లో తనిఖీలుండవనే విమర్శలున్నాయి. ఫిర్యాదు చేసేందుకు , సమాచారమిచ్చేందుకు ఫోన్? చేసినా స్పందించరనే భావన నెలకొంది. శాఖ కార్యాలయం పట్టణానికి దూరంగా ఉన్న కలెక్టరేట్‌లో ఉండటమూ వీరికి కలిసొచ్చినట్లవుతోంది. జనం కూడా అంతదూరం రాలేకపోవడంతో వీరు కార్యాలయానికి వచ్చినా, రాకపోయినా ఫర్వాలేదన్న పరిస్థితి నెలకొంది.

**అర్హత లేని వారే ఎక్కువ**

మెడికల్ దుకాణాలు ఔషధ నియంత్రణ శాఖ అనుమతి పొందిన తర్వాతే ఏర్పాటుచేసుకోవాలి. కానీ ఇటీవల మందుల దుకాణాల్లో అర్హత కలిగిన ఫార్మాసిస్టులు లేరు. ఎక్కువ చోట్ల పది, ఇంటర్? చదివిన వారే పనిచేస్తున్నారు. అయితే బీ, డీ ఫార్మసీ చదివిన వారికి ఎక్కువ వేతనాలు ఇవ్వాల్సి వస్తుందని వారిని నియమించుకోవడం లేదు. తక్కువ జీతానికి పని చేసేవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. చాలాచోట్ల వినియోగదారులు అడిగిన యాంటీ బయాటిక్స్?, ఇతర మందులు ఇస్తున్నారు.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

ఫార్మసీ ఫోన్‌నంబరు, చిరునామా, డీసీఏ లేదా సీడీఎస్‌సీవోల లాంటి ప్రభుత్వ నియంత్రిత సంస్థల లైసెన్స్? ఉందా లేదా పరిశీలించాలి.

వైద్యుడి చీటీ ఉంటేనే అమ్మకాలు చేసే దుకాణాల్లో కొనుగోలు చేయాలి.

డిస్కౌంట్లు ఎక్కువగా ఇస్తే అనుమానించాలి.

ఔషధాల కొనుగోళ్లపై ఫిర్యాదులు ఉంటే రాష్ట్ర డ్రగ్? కంట్రోల్? అడ్మినిస్ట్రేషన్? అధికారులకు పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు ఫిర్యాదు చేయొచ్చని తెలంగాణ డీసీఏ డైరెక్టర్? జనరల్? పేర్కొన్నారు.

## క్రమశిక్షణ అలవర్చుకున్న ఖైదీలకు శిక్షాకాలం తగ్గించేందుకు కృషి

**చర్లపల్లి (మేడిపల్లి):** నాలుగు గోడల మధ్య బంధీ అయిన ఖైదీలు సరస్వతీపుత్రులుగా ఎదిగేందుకు జైళ్ల శాఖ చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలిస్తున్నాయి. ఖైదీలు ఉన్నత చదువులు చదివేందుకు జైళ్ల శాఖ గతంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోగా... ఆశావహులంతా పట్టుదలతో చదివి, పరీక్షలు పాసై పదో తరగతి పట్టాలు పొందారు. బుధవారం చర్లపల్లిలోని కేంద్ర కారాగారంలో జైళ్ల శాఖ డీజీ డా.సౌమ్య మిశ్రా ఆధ్వర్యంలో ఎస్సెస్సీ పట్టాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ.. ఉన్నతంగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకున్న ఖైదీలకు శిక్షాకాలం తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో జీవనోపాధికి ఉపయోగపడే డేటా ఎంట్రీ ఆపరేటర్ వంటి పాఠ్యాంశాలు ఓపెన్ స్కూల్‌లో ఉన్నాయన్నారు. ఖైదీలు చూపిన పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమ, ఆత్మవిశ్వాసం, సంకల్పాన్ని ప్రశంసించారు. చర్లపల్లి జైలు నుంచి 56 మంది, నిజామాబాద్ జైలు నుంచి 15 మంది, చంచల్‌గూడ మహిళా జైలు నుంచి ఏడుగురు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా విజయవంతంగా పదో తరగతి పూర్తి చేసుకున్నారు. మొత్తం 78 మందికి డీజీ సౌమ్య మిశ్రా, ఓపెన్ స్కూల్ ప్రాంతీయ డైరెక్టర్ డా.ప్రవీణ్ చౌహాన్, జాయింట్ డైరెక్టర్ పరంప్రీత్ సింగ్‌తో కలిసి మెమోలు అందజేశారు.




## 'నీట్ పీజీ పరీక్ష కేంద్రం' మెసేజ్‌ల గందరగోళం

-మొదటిపేజీ తరువాయి

తెలియజేయాలని ఎన్‌బీఈఎంఎస్ ముందుగానే ప్రకటించింది. అందులో భాగంగా మంగళవారం అర్ధరాత్రి పలువురికి ఎస్ఎంఎస్‌లు, ఈ--మెయిల్ వెళ్లాయి. తెలంగాణలో ఉండి, దరఖాస్తు సమయంలో ఎంపిక చేసుకున్న రాష్ట్రాలకు సంబంధం లేని నగరాల పేర్లు రావడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. కొందరికి తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నగరాల పేర్లు వచ్చినట్లు అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు.

**హాల్‌టికెట్ వచ్చేది 27న**

ప్రస్తుతం విడుదల చేసింది కేవలం పరీక్ష రాసే నగరం సమాచారం మాత్రమే. ఇది హాల్‌టికెట్ కాదు. అసలు పరీక్ష కేంద్రం పూర్తి చిరునామా, ఇతర వివరాలతో కూడిన అడ్మిట్ కార్డులను ఆగస్టు 27న విడుదల చేయనున్నట్టు ఎన్‌బీఈఎంఎస్ షెడ్యూల్‌లో పేర్కొంది. నీట్ పీజీ పరీక్ష ఆగస్టు 30న కంప్యూటర్ ఆధారిత విధానంలో ఒకే రోజున నిర్వహించనున్నారు.

**నీట్ పీజీ సిటీ స్లిప్ విడుదల**

నీట్ పీజీ--2026 ప్రవేశ పరీక్షకు సంబంధించిన పరీక్ష నగర సమాచార స్లిప్ (సిటీ ఇంటిమేషన్ స్లిప్)ను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) బుధవారం విడుదల చేసింది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఖఫ్ఎశ్ఖీతీ‌ం. వ౦ఙ.ఱఅలో తమకు కేటాయించిన పరీక్ష నగరాన్ని తెలుసుకోవచ్చు.

**పోర్టల్‌లో సరైన సమాచారం.. అనంతరం మరో ఎస్ఎంఎస్**

ఎస్ఎంఎస్‌లు వచ్చిన తర్వాత అభ్యర్థులు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఎన్‌బీఈఎంఎస్ అధికారిక పోర్టల్‌లోకి వెళ్లి తమ వివరాలను పరిశీలించారు. అక్కడ మాత్రం తాము నివసిస్తున్న రాష్ట్రంలోనే పరీక్ష నగరం కేటాయించినట్టు పలువురికి కనిపించింది. ఈ గందరగోళంపై ఎన్‌బీఈఎంఎస్ బుధవారం వివరణ ఇచ్చింది. సాంకేతిక సమస్య కారణంగా కొందరు అభ్యర్థులకు ఎస్ఎంఎస్‌ల ద్వారా తప్పుడు 'పరీక్ష నగరం'సమాచారం వెళ్లిందని తెలిపింది.

## 47 ఏళ్ల చరిత్రలో తొలి టవర్స్

-మొదటిపేజీ తరువాయి

కింద 600 ఇళ్లు నిర్మించనున్నారు. 1980లో కేపీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు కోసం దసరా సమయంలో పేజ్ 1, 2 ప్రాంతంలో ఇళ్లకు శంకుస్థాపన చేశారు. 47 ఏళ్ల కాలంలో ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ, ఈడబ్ల్యుఎస్ నివాసాలు వేలల్లోనే నిర్మించింది. తొలి గేటెడ్ కమ్యూనిటీగా మలేషియన్ టౌన్‌షిప్ నిర్మాణమైంది. తాజాగా ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి టవర్స్ మాదిరి నిర్మించడం హౌసింగ్‌బోర్డు చరిత్రలోనే ఇదే మొదటిసారి.

**రూ.10 వేలు వాపస్**

హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న మొత్తం 7,340 ఇళ్లకు దరఖాస్తు గడువు ఆఖరు తేదీ ఈ నెల 15 వరకు పొడిగించి విషయం తెలిసిందే. లబ్ధిదారుల ఎంపిక కోసం ఆగస్టు 20న లాటరీ తీయాలని ప్రాథమికంగా నిర్ణయించనున్నారు. ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి ఇస్తామని, ఒకవేళ ఇళ్లను కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు ఫీజు రూ.10 వేలను తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వ యంత్రాంగం పేర్కొంది. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా 040-24603572 ఫోన్ నెంబరును సంప్రదించాలని ఒక ప్రకటనలో వెల్లడించారు.

**గడువు పెంపు**

ఇటీవల ఇళ్ల దరఖాస్తునకు గడువును ఈ నెల 15 వరకు పెంచారు. వరుసగా రెండో శనివారం, బోనాల సెలవులు రావడంతో గడువు పెంచాలని వివిధ వర్గాల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్? పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, లాటరీ ప్రక్రియ మాత్రం ఆలస్యం కాకుండా చూడాలని హౌసింగ్ బోర్డుకు మంత్రి సూచించారు. ఈ నెలాఖరు నాటికి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**కేవలం రూ.6 లక్షలకే ఫ్లాట్**

ఇళ్ల కోసం జులై 21 నుంచి ఆగస్టు 15 వరకు మీ సేవ ద్వారా దరఖాస్తులను గృహ నిర్మాణ శాఖ స్వీకరిస్తోంది. బహిరంగ మార్కెట్?లో రూ.30-58 లక్షల వరకు ధర పలికే ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం కేవలం రూ.6 లక్షలకే ఇస్తున్నట్లు అధికార వర్గం స్పష్టం చేసింది. ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపింది. దరఖాస్తు సమయంలో ఎటువంటి కుల, ఆదాయపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని వెల్లడించింది.

## తెలంగాణలో పెరిగిన పోలింగ్ కేంద్రాలు

-మొదటిపేజీ తరువాయి

ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేలా మార్పులు, చేర్పులు చేశారు. వివిధ జిల్లాల్లో 551 పోలింగ్ కేంద్రాల ప్రాంతం, 335 కేంద్రాల పేర్లు మారాయి. కొత్తగా 460 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 92 బూత్‌ల రద్దు లేదా విలీనం చేశారు. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా 368 పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 4094 పోలింగ్ కేంద్రాలు ఖరారు కాగా అతి తక్కువగా ములుగు జిల్లాలో 308 ఉన్నాయి.

## నేటి నుంచి ఎంబీబీఎస్,
## బీడీఎస్ మేనేజ్‌మెంట్ కోటా కౌన్సెలింగ్

**20వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు అవకాశం**



**హైదరాబాద్:** తెలంగాణలోని ప్రైవేట్ వైద్య, దంత కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి మేనేజ్‌మెంట్ కోటా కింద ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 13 ఉదయం 6 గంటల నుంచి ఈ నెల 20 సాయంత్రం 6 గంటల వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితాను విడుదల చేస్తారు. వెబ్ ఆప్షన్ల తేదీలను తర్వాత ప్రకటిస్తారు. నీట్--2026లో అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కనీస అర్హత 213 మార్కులు కాగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 177 మార్కులుగా నిర్ణయించారు. మేనేజ్‌మెంట్ కోటాలోని బీ కేటగిరీ సీట్లలో 85 శాతం తెలంగాణ స్థానికులకు కేటాయిస్తారు. మిగిలిన 15 శాతం సీట్లను దేశవ్యాప్తంగా అభ్యర్థులతో భర్తీ చేస్తారు. సీ కేటగిరీ, ఎన్ఆర్ఐ కోటా సీట్లకు దేశవ్యాప్తంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజుగా రూ.12 వేలు చెల్లించాలి. ఈ ఫీజు తిరిగి చెల్లించరు. ఎంబీబీఎస్ బీ కేటగిరీకి విశ్వవిద్యాలయ ఫీజు రూ.40 వేలు, సీ కేటగిరీ/ఎన్ఆర్ఐకి రూ.70 వేలు ఉంటుంది. బీడీఎస్‌కు వరుసగా రూ.20 వేలు, రూ.40 వేలు చెల్లించాలి. ట్యూషన్ ఫీజు మాత్రం ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 98 ప్రకారం ఉంటుంది. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల సంఖ్యను ప్రస్తుతం ప్రకటించలేదు. ఎన్ఎంసీ, ఎన్డీసీ అనుమతించిన సీట్ల మేరకు కాలేజీల వారీగా సీట్ల వివరాలను వెబ్ ఆప్షన్లకు ముందు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో వెల్లడించనున్నారు. కాగా, ఎంపికైన విద్యార్థులు కోర్సులో చేరిన తర్వాత మధ్యలో చదువు మానేస్తే రూ.20 లక్షల డిస్‌కంటిన్యూయేషన్ బాండ్ అమలు కానుంది. నిబంధనల ప్రకారం మూడేళ్లపాటు తెలంగాణలో ఎంబీబీఎస్/బీడీఎస్ ప్రవేశాలకు అనర్హత కూడా ఉంటుంది.

సంపాదకీయం

# వాయిదాల లోక్‌సభ ? ఎవరికి ఉపయోగం?

ప్రజా సమస్యలపై చర్చలు జరపాల్సిన లోక్‌సభ డెడ్‌లాక్ నిరంతరం కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ విధానాలు లేదా ఏవైనా వివాదాస్పద అంశాలపై చర్చ జరగాలని విపక్షాలు పట్టుబట్టడం సహజమే అయినప్పటికీ, ప్రభుత్వం ఒక నిర్దిష్ట అంశంపై చర్చకు సిద్ధమని ప్రకటించినా , స్పీకర్ సమయం కేటాయించినా.. మరో అంశాన్ని ముందుకు తెస్తూ సభను స్తంభింపజేయడం ప్రజాస్వామ్య వ్యవస్థలకే సవాలుగా మారుతోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ప్రతిపక్షాలు వివిధ అంశాలపై చర్చలతో పాటు మంత్రుల ప్రకటనలు, రాజీనామాలను డిమాండ్ చేస్తూ నిరసనలకు దిగడం వల్ల ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ దాదాపుగా కొట్టుకుపోయాయి. ప్రభుత్వం కొన్ని కీలక బిల్లులపై చర్చకు సిద్ధపడినా, ఇతర ప్రాధాన్యతలపై విపక్షాల సభా దిగ్బంధం వల్ల అనేక బిల్లులు చర్చలు లేకుండానే ఆమోదం పొందాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పార్లమెంట్ కార్యకలాపాలు సాఫీగా సాగడానికి ప్రజల సొమ్ము కోట్లాది రూపాయలు వెచ్చిస్తుంటే, రోజూ సభ వాయిదాలు పడటంతో ప్రజ సమస్యలు పక్కనపడిపోతున్నాయనే విమర్శలు జాతీయ మీడియాలో ప్రధానంగా వస్తున్నాయి. ఈ తరహా సభా దిగ్బంధం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, అసలేమీ చర్చ జరగకుండా సభ వాయిదా పడటం కంటే.. ఏ ఒక్క అంశం పైనైనా సభలో ఫలవంతమైన చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి ఎంతో శ్రేయస్కరం. నీట్ అక్రమాలపై ఢిల్లీలో నిరసనలకు దిగిన విద్యార్థులపై పోలీసుల దాడులపై ఇప్పటివరకూ పార్లమెంట్ కు వచ్చి సమాధానం చెప్పకుండా తప్పించుకుంటున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముప్పేట దాడి నేపథ్యంలో వెనక్కి తగ్గారు. అమిత్ షాను ఎలాగైనా పార్లమెంట్ కు రప్పించాలని విపక్షాలు పార్లమెంట్ ఉభయసభల్ని స్తంభింపచేస్తున్న వేళ.. ఎట్టకేలకు అమిత్ షా తన నిర్ణయం మార్చుకున్నారు. పార్లమెంట్ కు హాజరై ఢిల్లీ పోలీసుల దాడులపై సమాధానం ఇవ్వాలని నిర్ణయించారు. నీట్ అక్రమాల నేపథ్యంలో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ గత నెలలో విద్యార్థులు కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ కు బయలుదేరారు. వీరిని అడ్డుకునేందుకు ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్, బాష్పవాయువు ప్రయోగాలతో పాటు పెల్లెట్ గన్ లను కూడా ప్రయోగించారు. అలాగే మేకులు కొట్టిన లాఠీలతో బాదడం, ఎలక్ట్రిక్ బేటన్లతో కొట్టడం చేశారు. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు గాయాలపాలయ్యారు. వీరిని వివిధ ఆస్పత్రుల్లో కేంద్రమంత్రులు పరామర్శించారు. అప్పటి నుంచీ ఈ దారుణాలపై హోంమంత్రి అమిత్ షా సమాధానం కోసం విపక్షాలు పట్టుబడుతున్నా కేంద్రం ఒప్పుకోవడం లేదు ఈ నేపథ్యంలో విపక్షాలు నిత్యం ఉభయసభల్ని స్తంభింపచేస్తున్నా అమిత్ షా మాత్రం సభకు రావడం లేదు. దీంతో ఓ దశలో రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కూడా విపక్షాల డిమాండ్ ప్రకారం అమిత్ షాను సభకు రప్పించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకు సూచించారు. దీంతో పరీక్షల అవకతవకలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా ఢిల్లీలో పెల్లెట్ గన్‌లు, బీహార్‌లో ఏకే-47లను ఉపయోగించడంపై హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో హాజరై వివరణ ఇవ్వాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌కు అంగీకరిస్తున్నట్లు, పోలీసుల చర్యతో సహా విద్యార్థుల నిరసనలకు సంబంధించిన ప్రతి అంశంపై పార్లమెంటులో చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అయితే సభా కార్యకలాపాల సమయంలో ప్రతిపక్షాలు హంగామా సృష్టించకూడదని మంత్రి షరతు పెట్టారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ప్రతిపక్షాల హక్కు అయినప్పటికీ, అది ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలగకుండా సభ సజావుగా సాగేందుకు తోడ్పడేలా ఉండాలన్నది రాజ్యాంగ నిపుణుల భావన. చర్చల ద్వారా మాత్రమే విధాన నిర్ణయాల్లో లోపాలను సరిదిద్దడం, ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిర్ధారించడం సాధ్యమవుతుంది. రామమందిర విరాళాలపై అమిత్ షా చేసిన ప్రకటనపై ప్రతిపక్ష కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో మంగళవారం కూడా నిరసన చేపట్టారు. మాకు అడ్డంకులు సృష్టిస్తారా అంటూ పాలక పక్ష ఎన్‌డీఏ ఎంపీలు పోటీగా నిరసన చేపట్టారు. పార్లమెంట్ ప్రధాన ద్వారాల్లోని ఒకటైన మకర ద్వారం వద్ద ప్రతిపక్ష, పాలక పక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఢిల్లీలో విద్యార్థి నిరసనకారులపై పోలీసుల అణచివేత, రామ మందిరం విరాళాల దుర్వినియోగంపై హోం మంత్రి అమిత్ షా పార్లమెంటుకు వచ్చి చర్చించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. కాంగ్రెస్ నేతృత్వంలోని జార్ఖండ్‌లో నిరసనలు చేపట్టిన విద్యార్థులపై హేమంత్ సొరేన్ ప్రభుత్వం లాఠీచార్జ్ జరిపించిందని, దీనిపై చర్చించడానికి రాహుల్‌గాంధీ పారిపోతున్నారని, డబుల్ గేమ్ ఆడుతున్నారని ఆరోపిస్తూ పాలక పక్ష ఎంపీలు ఎదురు నిరసనలు చేపట్టారు. పార్లమెంటు ను ఉద్దేశించి ప్రసంగించడానికి, ప్రతిపక్షాల ప్రశ్నలకు బదులివ్వడానికి అమిత్ షా సిద్ధంగా ఉన్నారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు చెప్పారు. అయినా ప్రతిపక్ష ఎంపీలు తమ నిరసన కొసాగించారు. రామ మందింలో విరాళాల దుర్వినియోగంపై ప్రతిపక్ష ఎంపీలు ఒక స్కిట్ ఈ నిరసనలో ప్రదర్శించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి , స్పీకర్ నేతృత్వంలో విపక్ష నేతలతో చర్చలు జరిపి సభా స్థంభనను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. ఉభయ పక్షాల మధ్య సమ్మతి కొరవడటంతో గందరగోళం కొనసాగుతోంది. ఏదేమైనా, విపక్షాలు వాకౌట్‌లు లేదా ఆందోళనలతో సమయాన్ని వృథా చేయకుండా, దొరికిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రభుత్వం ఇచ్చే చర్చల్లో పాల్గొనడమే ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుంది. ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

# అరుణాచల్‌లోకి అక్రమంగా చైనా బలగాలు

## డ్రాగన్‌కు భారత్ వార్నింగ్



**ఇటానగర్ :** అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు తరుచూ కొత్త పేర్లు సూచిస్తూ.. కవ్వింపులకు పాల్పడుతోంది పొరుగు దేశం చైనా. ఇటీవల చైనాకు గట్టి కౌంటర్ ఇస్తూ 27 ప్రాంతాలకు భారత్ కొత్త పేర్లను పెట్టంది. దీనిపై డ్రాగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇది చట్టవిరుద్ధమని వాదిస్తోంది. అయితే, ఈ వాదనలను భారత్ తిప్పికొట్టింది. అరుణాచల్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని పునరుద్ఘాటించింది. అంతేకాదు, సరిహద్దుల్లో పరిస్థితులనే ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని భారత్ స్పష్టం చేసింది. ఈశాన్య సరిహద్దుల్లోని అరుణాచల్ ప్రదేశ్ అప్పర్ సుబాన్సిరి జిల్లాలోకి చైనా దళాలు అక్రమంగా చొరబడ్డాయనే నివేదికలపై భారత్ తీవ్రంగా స్పందించింది. సరిహద్దుల్లో నెలకొనే పరిస్థితులే ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తాయని ఈ మేరకు భారత విదేశాంగ స్పష్టం చేసింది. స్థానికులను ఉటంకిస్తూ ఇటీవల వచ్చిన కథనాల ప్రకారం... చైనా బలగాలు వాస్తవాధీన రేఖను దాటి టాక్సింగ్ సర్కిల్‌లోని పుకార్ లా, ఒల్లాలోకి ప్రవేశించినట్టు వార్తలు వెలువడ్డాయి. నివేదికలపై అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూ గతవారం మాట్లాడుతూ.. ప్రచారాన్ని ఖండించారు. అంతేకాదు, ఆర్మీ, స్థానిక సంస్థలతో మాట్లాడి ఏం జరిగిందో తెలుసుకుంటానని అన్నారు. భారత భూభాగాన్ని మన సైన్యం ఎంతో సమర్థవంతంగా పరిరక్షిస్తోందని, కాబట్టి ఎలాంటి చొరబాటు జరగలేదని భావిస్తున్నానని పెమా ఖండూ అన్నారు. అయితే, మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్‌ను దీనిపై ప్రశ్నించగా.. సరిహద్దుల్లో శాంతిభద్రతలను కాపాడటమే అత్యంత కీలమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఇటీవల సరిహద్దు అంశంపై జరిగిన దౌత్యపరమైన చర్చల వివరాలను ఆయన వెల్లడించారు.

బోర్డర్‌లో శాంతి ముఖ్యం

"భారత్-చైనా సరిహద్దుకు సంబంధించిన సమస్యను ఎప్పుడూ అత్యంత తీవ్రమైనవిగా పరిగణిస్తాం... ఈ విషయాన్ని చైనా పక్షంతో జరిగిన చర్చల్లోనూ స్పష్టం చేశాం.. అక్కడ శాంతి, ప్రశాంతత నెలకొనడం అత్యంత ముఖ్యం.. సరిహద్దుల్లోని పరిస్థితులే ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని ప్రతిబింబిస్తాయని మేము తెగేసి చెప్పాం" అని జైస్వాల్ అన్నారు. "ఇటీవల ఆగస్టు 6 జరిగిన భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు, సమన్వయం కోసం ఏర్పాటు చేసిన వర్కింగ్ మెకానిజం 36వ సమావేశంలో కూడా ఈ విషయాన్ని పునరుద్ఘాటించాం.... ఈ సమావేశంలో ఇరువర్గాలు వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న పరిస్థితిని సమీక్షించాయి. ద్వైపాక్షిక సంబంధాల సమగ్ర అభివృద్ధికి సరిహద్దు ప్రాంతాలలో శాంతిభద్రతలను కాపాడటం అత్యవసరమని భారత పక్షం మరోసారి నొక్కిచెప్పింది" అని ఆయన పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి అపోహలు, అపార్థాలకు తావులేకుండా డబ్ల్యూఎంసీసీ స్థానిక కమాండర్ స్థాయి సమావేశాలతో పాటు దౌత్య, సైనిక మార్గాలను ఉపయోగించుకోవడానికి ఇరుదేశాలు అంగీకరించాయని రణధీర్ జైస్వాల్ చెప్పారు.

భారత్‌లో విడదీయరాని భాగం

అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టే ప్రయత్నాలను తిప్పికొడుతూ గత వారం భారత్ 27 ప్రాంతాలకు భారత అధికారిక మ్యాప్‌లో ప్రామాణిక పేర్లను సూచించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై చైనా అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. అరుణాచల్ ప్రదేశ్‌ను తాము గుర్తించబోమని వ్యాఖ్యానించింది. "చైనా కాలక్రమేణా ఉపయోగిస్తున్న పేర్లను భారత్ తన సొంత పేర్లతో మార్చడానికి ప్రయత్నించడం చట్టవిరుద్ధం.. చెల్లబాటు కూడా కావు" అని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా చేసిన ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో విడదీయరాని భాగమని విదేశాంగ శాఖ ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టమైన సందేశాన్నిచ్చారు.

# స్వాతంత్ర్య దినోత్సవానికి రెడ్ ఫోర్ట్ సిద్ధం



**న్యూఢిల్లీ :** 17వ శతాబ్దంలో వర్తకం కోసం ఇండియాకు వచ్చిన ఆంగ్లేయులు.. తర్వాత నాటి దేశంలోని అనైక్యతను ఆసరాగా తీసుకుని చివరకు అధికారం చేజిక్కించుకుని పెత్తనం చెలాయించారు. దాదాపు 200 సంవత్సరాల పాటు సాగిన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరిగాయి. చివరకు 1947లో భరతమాతకు విదేశీ పాలన నుంచి విముక్తి లభించింది. ఆ ఏడాది 15న స్వాతంత్ర్యం లభించింది. అప్పటి నుంచి ఏటా ఆగస్టు 15న భారతావని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటోంది. భారతదేశం మరో నాలుగు రోజుల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనుంది. అయితే ఈ వేడుక సమీపిస్తున్న తరుణంలో ఒక ప్రశ్న తరచుగా వేధిస్తుంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం 79వదా లేక 80వదా?. భారతదేశం స్వాతంత్ర్య పొంది ఎన్ని సంవత్సరాలు గడిచాయి? లేదా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంఖ్య ఎంత? అనే దానిపై ఈ సమాధానం ఆధారపడి ఉంటుంది. బ్రిటీష్ పాలన నుంచి భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అందువల్ల 2026 ఆగస్టు 15 నాటికి దేశం 79 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని పూర్తి చేసుకుంటుంది. కానీ, 2026 ఆగస్టు 15 భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సూచిస్తుంది.

79 లేదా 80వ వేడుకనా?

భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. కాబట్టి 2026 ఆగస్టు 15 నాటికి 79 ఏళ్లు పూర్తవుతాయి. అంటే, 2026 - 1947 = 79 సంవత్సరాలు. అదే సమయంలో మొదటి స్వాతంత్ర్య దినోత్సవాన్ని 1947లోనే జరుపుకున్నాం. ఆ వేడుకను మొదటి స్వాతంత్ర్య దినోత్సవం అనుకుంటే 2026 నాటికి ఇది 80వ వేడుక అవుతుంది. కాబట్టి, వేటిని పరిగణనలోకి తీసుకుంటున్నారనే దానిబట్టి ఈ రెండు పదాలు సరైనవే కావచ్చు. ఎందుకంటే 2026 నాటికి 79 వ స్వాతంత్ర్యం పూర్తవుతుంది. 2026 ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆగస్టు 15, 1947 భారత మొదటి స్వాతంత్ర్య దినోత్సవం.

ఈ ఏడాది 80వ స్వాతంత్ర్య దినోత్సవమా?

వార్షికోత్సవానికి, సంఖ్యతో కూడిన వేడుకకు మధ్య ఉండే వ్యత్యాసమే ఈ గందరగోళానికి ప్రధాన కారణం. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, దేశం తన తొలి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. ఆ తర్వాత సంవత్సరం రెండోది. ప్రతి ఆగస్టు 15న ఈ లెక్కింపు కొనసాగింది.

1947 - మొదటి స్వాతంత్ర్య దినోత్సవం
1948 - రెండో స్వాతంత్ర్య దినోత్సవం
1949 - మూడో స్వాతంత్ర్య దినోత్సవం
2025 - 79వ స్వాతంత్ర్య దినోత్సవం
2026 - 80వ స్వాతంత్ర్య దినోత్సవం

కాబట్టి దేశానికి స్వాతంత్ర్య వచ్చి 79 ఏళ్లు పూర్తయినప్పటికీ, 2026 ఆగస్టు 15 భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం కావడానికి ఇదే కారణం. భారత్ 2026లోనే తన 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 79 వసంతాలు పూర్తి చేసుకుంటుంది. భారతదేశానికి స్వాతంత్ర్య వచ్చి ఎన్ని సంవత్సరాలైంది అని అడిగితే సమాధానం 79 ఏళ్లు. భారతదేశం ఎన్నో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటుంది అని అడిగితే, సమాధానం 80వ స్వాతంత్ర్య దినోత్సవం.

స్వాతంత్ర్య దినోత్సవం 2026 వేడుకలు

దాదాపు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి దేశానికి 1947 ఆగస్టు 15న విముక్తి లభించడంతో ఏటా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా జెండా వందన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర వేడుకలతో దీనిని నిర్వహిస్తారు. ప్రధాన జాతీయ వేడుక న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరుగుతుంది. అక్కడ ప్రధాన మంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు

# 172 దేశాలకు ఈ-వీసా వ్యవస్థ!

**న్యూఢిల్లీ :** భారత్‌ను సందర్శించే అంతర్జాతీయ ప్రయాణికులకు ప్రయాణ సౌలభ్యాన్ని మరింత పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. పంజాబ్‌లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉన్న ప్రముఖ అట్టారీ ల్యాండ్ పోర్టుతో పాటు మరో 10 అంతర్జాతీయ కేంద్రాలోకి ఈ-వీసా హోల్డర్లకు ప్రవేశాన్ని కల్పిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నూతన నోటిఫికేషన్ విడుదల చేసింది. తొమ్మిది ల్యాండ్ పోర్టులు, రెండు విమానాశ్రయాలను ఈ జాబితాలో చేర్చడంతో.. దేశవ్యాప్తంగా ఈ-వీసా ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి అనుమతి ఉన్న అంతర్జాతీయ కేంద్రాల సంఖ్య ఏకంగా 88కి చేరింది. కేంద్రం తాజాగా విడుదల చేసిన సవరించిన నిబంధనల ప్రకారం.. విదేశీ ప్రయాణికులకు ప్రవేశం కల్పించే మొత్తం 88 కేంద్రాలలో 37 విమానాశ్రయాలు, 38 ఓడరేవులు, 13 ల్యాండ్ పోర్టులు ఉన్నాయి. అయితే కొత్తగా మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్, ఆంధ్రప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరం తిరుపతి విమానాశ్రయాలను కొత్తగా ఈ-వీసా జాబితాలో చేర్చారు. అలాగే కొత్తగా పంజాబ్‌లోని అట్టారీతో




పాటు రక్సాల్, రూపైడిహా, జోగ్బానీలతో పాటు దర్రంగా, గెడే, ఘోజాదంగా, హరిదాస్‌పూర్, జైగావ్, డావ్కీ, మోరే సరిహద్దు ప్రాంతాలను ఈ-వీసా చెక్‌పోస్టులుగా గుర్తించారు. విదేశీయులకు ఈ-వీసా నిబంధనలను ఎంతగా సడలించినప్పటికీ.. పాకిస్థాన్ పౌరులకు మాత్రం ఈ సదుపాయాన్ని దూరంగా ఉంచారు. పాకిస్థానీ పాస్‌పోర్టు కలిగిన వ్యక్తులకు లేదా పాకిస్థానీ మూలాలు ఉన్న ప్రయాణికులకు భారత్ ఎలాంటి ఈ-వీసాలను మంజూరు చేయడం లేదు. అలాంటివారు సాధారణ పద్ధతిలోనే విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు లేదా కాన్సులేట్ ద్వారా నేరుగా రెగ్యులర్ వీసాకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఈ-పోర్టల్ స్పష్టం చేసింది. భారత వీసా నిబంధనలను సులభతరం చేస్తూ 2014లో కేవలం 43 దేశాల పౌరుల కోసం ప్రారంభించిన ఈ-వీసా సేవలు.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 172 దేశాల పౌరులకు అందుబాటులోకి వచ్చాయి. టూరిస్ట్, బిజినెస్, మెడికల్, స్టూడెంట్, గ్రూప్ ట్రావెల్, క్రూయిజ్, ట్రాన్సిట్, పర్వతారోహణతో సహా మొత్తం 17 వేర్వేరు సబ్-కేటగిరీలకు ఈ-వీసా సౌకర్యాన్ని వర్తింపజేస్తున్నారు. ఈ-వీసాల కోసం దాఖలయ్యే దరఖాస్తుల్లో దాదాపు 95 శాతానికి పైగా అప్లికేషన్లను కేవలం 72 గంటల వ్యవధిలోనే ప్రాసెస్ చేసి అధికారులు క్లియరెన్స్ ఇస్తున్నారు. ప్రస్తుతం అట్టారీ వంటి కీలక ల్యాండ్ పోర్టులతో పాటు భోపాల్, తిరుపతి విమానాశ్రయాలకు ఈ-వీసా ఎంట్రీ హోదా దక్కడంతో విదేశీ పర్యాటకులు, వ్యాపారవేత్తలకు రవాణా మరింత సులభతరం కానుంది.

# బాలికల సమస్యలు తెలుసుకునేందుకు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మోడల్ స్కూల్ హాస్టల్, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులతో ముఖాముఖి**

**"కష్టపడి చదవండి.. కాన్ఫిడెంట్‌గా ఉండండి"**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**






**కరీంనగర్, ఆగస్టు 12:(నవగీతం)** విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. బుధవారం రాత్రి శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని మోడల్ స్కూల్ హాస్టల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి హాస్టల్‌లో అందుతున్న వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య ఏమైనా ఉందా? గదుల్లో లైట్లు, ఫ్యాన్లు సక్రమంగా పనిచేస్తున్నాయా? డస్ట్‌బిన్లు ఉన్నాయా? వాష్‌రూమ్‌లను ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారా?" అంటూ విద్యార్థులను ప్రశ్నించారు. హాస్టల్‌లో అందిస్తున్న భోజనం, టిఫిన్ నాణ్యత ఎలా ఉందని, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని కూడా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రెండు విద్యాసంస్థల్లోని కిచెన్, స్టోర్‌రూమ్‌లను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నిల్వ, వంటగది పరిశుభ్రత, ఇతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులను వివరాలు అడిగారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డైట్ మెనూ ఖచ్చితంగా ప్రతిరోజు పాటించాలని అధికారులను ఆదేశించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కోతుల బెడద ఉందని బాలికలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ చిత్రా మిశ్రా.. "కష్టపడి చదువుకోండి. చదువుతో పాటు ఆటలు ఆడుతూ ఆనందంగా ఉండాలి. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. మీ లక్ష్యాలను సాధించేలా బాగా చదువుకోవాలి" అని సూచించారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను దాచుకోకుండా సంబంధిత ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా వసతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ తనిఖీలో డీఈఓ చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్‌రెడ్డి, మిల్కూరి శ్రీనివాసుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ కోసం ఆగస్టు 31లోపు డెడ్ లైన్

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు ఆగస్టు 31లోగా ఈ కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేయాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సూచిస్తున్నాయి. ఈ గడువులోగా పూర్తి చేయని వినియోగ దారులకు భవిష్యత్తులో గ్యాస్ సేవలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా సబ్సిడీ, వినియోగదారుల వివరాల ధృవీకరణ, డూప్లికేట్ కనెక్షన్ల నివారణ వంటి అంశాల కోసం ఈ ప్రక్రియను చేపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు ఆగస్టు 31లోగా ఈ కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేయాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సూచిస్తున్నాయి. ఈ గడువులోగా పూర్తి చేయని వినియోగదారులకు భవిష్యత్తులో గ్యాస్ సేవలకు సంబంధించిన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా సబ్సిడీ, వినియోగదారుల వివరాల ధృవీకరణ, డూప్లికేట్ కనెక్షన్ల నివారణ వంటి అంశాల కోసం ఈ ప్రక్రియను చేపడుతున్నారు. అయితే ఈ కేవైసీ కోసం ప్రత్యేకంగా కేంద్రాలకు వెళ్లకుండా ఇంట్లోనే మొబైల్ ద్వారా కూడా పూర్తి చేయొచ్చు. గ్యాస్ కనెక్షన్లు నిజమైన లబ్ధిదారుల పేర్లలోనే కొనసాగుతున్నాయా..? లేదా అనే విషయాన్ని నిర్ధారించడం కోసమే ఈ ఈ కేవైసీ. ఒకే వ్యక్తి పేరుతో ఒకటి కంటే ఎక్కువ కనెక్షన్లు ఉండటం.. తప్పుడు వివరాలతో కనెక్షన్లు తీసుకోవడం వంటి అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఈ ధ్రువీకరణను చేపడుతున్నాయి. దీంతో అర్హులైన వినియోగదారులకే ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కేవైసీ పూర్తి చేయడానికి గ్యాస్ ఏజెన్సీకి వెళ్లాలంటే కొందరికి ఇబ్బందులు ఉంటాయి. దీంతో ఆ అవసరం లేకుండా ఇంటి నుంచే స్మార్ట్‌ఫోన్ ద్వారా దీనిని




పూర్తి చేసుకునే అవకాశం కల్పించారు. ఇందుకోసం మీరు ఏ కంపెనీ గ్యాస్ కనెక్షన్ ఉపయోగిస్తున్నారో దానికి అనుగుణంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. లేదా ఆ కంపెనీ వెబ్ సైట్ నుంచి కూడా ఈ ప్రక్రియను చేయొచ్చు. ముందుగా గ్యాస్ కంపెనీ యాప్ డౌన్ లోడ్ చేసుకున్న తరువాత రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. అనంతరం ప్రొఫైల్ లేదా మై అకౌంట్ విభాగంలోకి వెళ్లి 'ఈకేవైసీ లేదా రీ వెరిఫికేషన్ అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అక్కడ ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు కోసం ఆధార్ ఫేస్ ఆర్ డీ యాప్ ఓపెన్ అవుతుంది. ముఖంపై సరిపడా వెలుతురు ఉండేలా చూసుకుని కెమెరా ద్వారా ఫేస్ స్కాన్ పూర్తి చేయాలి. ధ్రువీకరణ విజయవంతమైతే ఈ కేవైసీ పూర్తయినట్లు స్క్రీన్‌పై సమాచారం కనిపించడంతో పాటు కన్ఫర్మేషన్ మెసేజ్ కూడా వస్తుంది ఫేస్ స్కాన్ చేసే సమయంలో ముఖం స్పష్టంగా కనిపించేలా ఉండాలి. కళ్లద్దాలు, మాస్క్, టోపీ వంటివి తొలగించడం మంచిది. ఇంటర్నెట్ కనెక్షన్ బాగా ఉండాలి. అలాగే ఆధార్‌లో నమోదైన వ్యక్తే స్కాన్ చేయాలి. లేదంటే ధృవీకరణ విఫలమయ్యే అవకాశం ఉంటుంది. చాలా మంది ఒకేసారి ఈ కేవైసీ చేయడానికి ప్రయత్నిస్తే సర్వర్‌పై ఒత్తిడి పెరిగి యాప్ నెమ్మదిగా పనిచేసే అవకాశం ఉంటుంది. అందుకే ఉదయం తొందరగా లేదా రాత్రి సమయంలో ఈ కేవైసీ ప్రయత్నిస్తే ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వినియోగదారులు చెబుతున్నారు.

## బిజెపి పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం వెంకటేశం కు ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**కోహెడ** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ వాసి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం వెంకటేశం ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మొదటిసారిగా కోహెడ మండలానికి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం వెంకటేశం తో పాటు జిల్లాలో కొత్తగా అధికారాలు చేపట్టిన హుస్నాబాద్ నియోజకవర్గంలోని, భీమదేవరపల్లి సర్పంచ్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమార్ ని, బిజెపి జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్ ని, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

## డీఎస్సీ అభ్యర్థులకు 17న ప్రత్యేక శిక్షణ తరగతులు

**అల్లూరి :** ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సంధ్యారాణి ఈ నెల 10న అరకు వ్యాలీలో నిర్వహించిన ఆదివాసీ ఉత్సవాల సందర్భంగా చేసిన ప్రకటన మేరకు, త్వరలో డీఎస్సీ పరీక్ష జరగనున్న నేపథ్యంలో పాడేరు డివిజన్ పరిధిలోని డీఎస్సీ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంతి,తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు పాడేరులోని శంకరన్ ఆడిటోరియంలో ఒకరోజు ఓరియంటేషన్, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. గతంలో డీఎస్సీ పరీక్షల్లో టాపర్లుగా నిలిచి, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఈ ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షా సన్నద్ధత, పరీక్షా విధానం, ముఖ్యమైన అంశాలు, మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారు మార్గదర్శకత్వం అందించనున్నారని తెలిపారు.

# రసవత్తరంగా ప్రకాష్ గౌడ్ ఫ్యామిలీ డ్రామా..

**హైదరాబాద్ :** రాజేంద్రనగర్ రాజకీయం వేడెక్కింది. అధికారం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత వివాహ నిర్ణయాలు కలగలిసి ఒక సంచలనాత్మక పొలిటికల్ డ్రామాకు తెరలేపాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సొంత ఇంట్లోనే ఊహించని సవాలు ఎదురైంది. ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ నేరుగా తండ్రిపైనే తీవ్రస్థాయిలో తిరుగుబాటు బావుటా ఎగరవేసి, మీడియా ముందుకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా అధికార పీఠంపై ఉన్న తండ్రికి, తన ప్రేమ వివాహానికి రక్షణ కోరుతున్న కుమారుడికి నడుమ సాగుతున్న ఈ పోరు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదానికి మూలం సంతోష్ గౌడ్ ప్రేమ వివాహ నిర్ణయమే. రూపా రెడ్డి కుమార్తెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పటి నుంచి కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం వివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, తమకు మద్దతుగా నిలిచిన వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నారని సంతోష్ నేరుగా ఎమ్మెల్యేపైనే సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల మణికొండలోని రూపా రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు ప్రవేశించి సృష్టించిన అలజడి వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హస్తం ఉందని, అంతర్గత ఆస్తి తగాదాలు, మనస్పర్థలే ఈ దాడులకు కారణమని ఆయన స్పష్టం



చేశారు. అధికార వర్గాల ఒత్తిడి, పోలీసుల వైఖరిపై కూడా సంతోష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాణభయంతో అత్యవసరంగా డయల్-100 ద్వారా రక్షణ కోరినప్పటికీ, నార్సింగ్ పోలీసులు స్పందించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి రాజకీయాధికారానికి పోలీసులు తలొగ్గారని, బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. నిజాలు బయటపెట్టినందుకు తమ ప్రాణాలకు మరింత ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అటు బాధితురాలు రూపా రెడ్డి సైతం ఇది ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరుగుతున్న రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. తమను జైలుకు పంపించేందుకు ఎమ్మెల్యే వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ డ్రామాలో ఊహించని మలుపుగా రూపారెడ్డిని పోలీసులు చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడ్డారనే కేసులో అరెస్టు చేయడం స్థానికంగా మరింత ఉత్కంఠను పెంచింది. ఇది పోలీసులపై వచ్చిన ఆరోపణల కవర్-అప్ చర్యనా లేక పాత కేసుల అమలులో భాగమా అనే చర్చ మొదలైంది. మరోవైపు ఈ సంచలన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శైలి వ్యూహాత్మకంగా ఉంది. వాడెవడో తనకు తెలియదని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన సింపుల్ గా కొట్టి పారేశారు. సొంత కుమారుడి గుర్తింపునే ప్రశ్నించేలా వ్యాఖ్యానించడం ద్వారా ఈ వివాదం తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నించారా లేక సరైన సమయంలో పూర్తిస్థాయి సమాధానం చెప్పేందుకు సమయం తీసుకుంటున్నారా అనే కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి రాజేంద్రనగర్ శాసనసభ్యుడి కుటుంబంలో రగులుకున్న ఈ నిప్పు, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. అధికార బలం, కుటుంబ అంతర్గత వివాదాలు, పోలీసు వ్యవస్థ తీరు కలగలిసిన ఈ ఎపిసోడ్ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

## నెరవేరనున్న ప్రకాశం వాసుల కల

**ఒంగోలు :** కరువు కోరల్లో చిక్కుకుని, తాగడానికి చుక్క నీరు లేక, ఫ్లోరైడ్ రక్కసితో అల్లాడిపోతున్న పశ్చిమ ప్రకాశం (కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా) ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోంది. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఈ నెలాఖరులోనే కృష్ణా జలాలను విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. వర్షాధారం మినహా మరే ఇతర నీటి సౌకర్యం లేని మెట్ట భూముల్లో త్వరలోనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కనుండటంతో స్థానిక రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీశైలం సమీపంలోని కృష్ణానది కొల్లంవాగు నుంచి నీటిని తరలించేందుకు నల్లమల కొండల్లో నిర్మించిన 18.8 కిలోమీటర్ల పొడవైన రెండు సమాంతర సొరంగాల్లో.. రెండో సొరంగానికి సంబంధించిన చివరి విడత లైనింగ్ పనులు ప్రస్తుతం ముగింపు దశకు వచ్చాయి. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీలోగా ఈ మిగిలిన పనులన్నింటినీ పూర్తి చేసేలా అధికారులు డే అండ్ నైట్ కష్టపడుతున్నారు. ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడంపైనే నీటి విడుదల ఆధారపడి ఉంది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహంతో ప్రస్తుతం శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండుకుండలా మారింది. జూరాల నుండి వస్తున్న ఈ వరద నీటిని పక్కాగా వాడుకుని, నల్లమల సాగర్ కాలువ ద్వారా నీటిని వదిలేందుకు లీన్ పీరియడ్ ప్లాన్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. పెద్దారవీడు, మార్కాపురం, అర్ధవీడు మండలాల సరిహద్దుల్లోని కొండల మధ్య సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల ఆనకట్టల ఆధారంగా నిర్మించిన నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు ఈ 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాల్వ ద్వారా నీరు చేరనుంది. ఆగస్టు 17న పనులు పూర్తయిన వెంటనే, ఈ నెలాఖరుకల్లా మార్కాపురం, కనిగిరి ప్రాంతాల దాహార్తిని తీరుస్తూ వెలిగొండ జలాలు విడుదల కానున్నాయి.

## జనసేనకు మరో మంత్రి పదవి..?



**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో త్వరలోనే ఒకేసారి కీలక పరిణామాలు చోటుచేసుకో బోతున్నా యి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం త్వరలోనే ఏపీ క్యాబినెట్ ప్రక్షాళనకు సిద్ధమవుతున్నట్లు అమరావతి వర్గాల్లో గట్టి ప్రచారం సాగుతోంది. ఈ ప్రక్షాళనలో భాగంగా భాగస్వామ్య పక్షమైన జనసేన పార్టీకి మరో అదనపు మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జనసేన నుంచి క్యాబినెట్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తోపాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రులుగా కొనసాగుతుండగా.. ఇప్పుడు నాలుగో బెర్త్ ఎవరికి దక్కుతుందనే అంశంపై కూటమి రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ఈసారి దక్కబోయే అదనపు మంత్రి పదవిని ఉత్తరాంధ్ర రీజియన్‌కు కేటాయించాలని కూటమి పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాంధ్ర ప్రాంతంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ వ్యూహాన్ని రచిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తుండగా.. జనసేన కోటాలో రాబోయే ఈ కొత్త పదవితో ఉత్తరాంధ్రకు లభించనున్న నాలుగో మంత్రి పదవిగా ఇది నిలవనుంది. ముఖ్యంగా ఈ మంత్రి పదవి రేసులో బీసీ వర్గాలకు పెద్దపీట వేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ఇద్దరు కీలక నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అందులో ఒకరు అనకాపల్లి నుంచి గెలిచిన సీనియర్ నేత కొణతాల రామకృష్ణ కాగా.. మరొకరు విశాఖపట్నం సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్. అయితే, ఉత్తరాంధ్రలో అత్యంత బలమైన సామాజికవర్గంగా ఉన్న గవర వర్గాన్ని ప్రసన్నం చేసుకునేందుకు ఆ వర్గానికి చెందిన సీనియర్ లీడర్ కొణతాల రామకృష్ణకే మంత్రి పదవి దక్కే అవకాశాలు అత్యధికంగా ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆయనకున్న రాజకీయ అనుభవం, సీనియారిటీ కూడా దీనికి ప్లస్ పాయింట్‌గా మారే అవకాశం ఉంది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పేరు కూడా గట్టిగా పరిశీలనలో ఉన్నప్పటికీ, సామాజిక సమీకరణాలు మరియు ప్రాంతీయ బలోపేత వ్యూహాల ప్రకారం కొణతాల రామకృష్ణ వైపే అధిష్ఠానం మొగ్గు చూపవచ్చని అంటున్నారు. ఈ నెలాఖరు లేదా వచ్చే నెల ప్రారంభంలో జరగబోయే క్యాబినెట్ విస్తరణపై త్వరలోనే అధికారికంగా పూర్తి స్పష్టత రానుంది.



## నియోపోలీస్ లో ఎకరా 120 కోట్లు...

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధుల సమీకరణే లక్ష్యంగా కోకాపేట్‌లోని నియోపోలిస్, గోల్డెన్ మైల్ లేఅవుట్లతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములను వేలం వేయడానికి సిద్ధమైంది. నియోపోలిస్‌లో ఎకరానికి కనీస ధర రూ. 120 కోట్లుగా, గోల్డెన్ మైల్‌లో రూ. 70 కోట్లుగా ఖరారు చేశారు. ఈ వేలం ప్రక్రియ ఆగస్టు 24 నుంచి సెప్టెంబర్ 9 వరకు సాగనుంది. మోకిలా, బాచుపల్లి, సూరారం వంటి నివాస ప్రాంతాల్లోని ఖాళీ ప్లాట్లను కూడా ఈ-వేలంలో ఉంచారు. హైదరాబాద్ నగర పరిధిలో భూముల విక్రయాల ద్వారా భారీగా ఆదాయం సమీకరించడమే ధ్యేయంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మరొక భారీ ఈ-వేలానికి శ్రీకారం చుట్టింది. అత్యంత ఖరీదైన కోకాపేట్‌లోని నియోపోలిస్, గోల్డెన్ మైల్ లేఅవుట్లలో ఉన్న విలువైన భూములతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ ప్లాట్లను విక్రయించడానికి అధికారులు నోటిఫికేషన్ సిద్ధం చేశారు. గతంలో డిసెంబర్ 2025లో నిర్వహించిన నియోపోలిస్ భూముల వేలంలో ఎకరానికి అత్యధికంగా రూ. 131 కోట్లు, రూ. 118 కోట్ల వరకు ధర పలికి హెచ్ఎండీఏకి సుమారు రూ. 1000 కోట్ల ఆదాయం సమకూరింది. అంతకుముందు వివిధ దశల్లో చేపట్టిన వేలం పాటల ద్వారా సుమారు రూ. 3,708 కోట్లు వచ్చాయి. గతంలో నమోదైన రికార్డు ధరలను ప్రాతిపదికగా తీసుకుంటూ.. ప్రస్తుతం నియోపోలిస్ లేఅవుట్‌లోని 4.59 ఎకరాల భూభాగానికి కనీస ధరగా ఎకరానికి రూ. 120 కోట్లుగా నిర్ణయించారు. అలాగే గోల్డెన్ మైల్ లేఅవుట్‌లోని 0.70 ఎకరాల భూమికి ఎకరానికి రూ. 70 కోట్ల ప్రారంభ ధరను నిర్ణయించారు. ఈ ప్రధాన రెండు లేఅవుట్లకు సెప్టెంబర్ 9న ఈ-వేలం జరగనుంది. ఈ వేలం ప్రక్రియ మొత్తం ఆగస్టు 24న ప్రారంభమై సెప్టెంబర్ 9 వరకు కొనసాగనుంది. కోకాపేట్ మాత్రమే కాకుండా నగర శివారులలో ఉన్న పలు రెసిడెన్షియల్ లేఅవుట్లలో కూడా భూములను హెచ్ఎండీఏ అమ్మకానికి ఉంచింది. కూకట్‌పల్లి సమీపంలోని హైదరాబాద్ నగర్, మోకిలా, బాచుపల్లి, కొత్తూర్ సమీపంలోని ఇన్ముల్‌నర్వ లేఅవుట్లతో పాటు బైరాగిగూడ, చందానగర్, సూరారం, కాప్రా, కిష్టారెడ్డిపేట్, సరూర్‌నగర్ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లను వేలంలో విక్రయించనున్నారు. ఈ వేలంలో భాగంగా మోకిలా లేఅవుట్‌లోని 300 నుంచి 500 చదరపు గజాల ప్లాట్లకు చదరపు గజానికి కనీస ధర రూ. 55 వేలు, బాచుపల్లి లేఅవుట్‌లోని ప్లాట్లకు రూ. 45 వేలుగా నిర్ణయించారు. అలాగే సూరారంలో ఉన్న 2,420 చదరపు గజాల ల్యాండ్ పార్సెల్‌కు గజానికి రూ. 75 వేలు, మరో 4,840 చదరపు గజాల ప్లాట్‌కు గజానికి రూ. 55, వేలు అప్‌సెట్ ధరగా ఖరారు చేశారు. క్లియర్ టైటిల్స్ ఉన్న ఈ ప్రభుత్వ భూముల విక్రయానికి బిల్డర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలు, కొనుగోలుదారుల నుంచి భారీ స్పందన వస్తుందని అధికారులు భావిస్తున్నారు

నవగీతం
తెలుగు దినపత్రిక
గురువారం
13 ఆగస్టు 2026

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ్ రావు.

**ములుగు, ఆగస్టు 12,(నవగీతం):** ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు పర్యటన లో భాగంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి కలెక్టర్ బుధ వారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్, గట్టమ్మ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చేపడుతున్న బారికేడింగ్, వీవీఐపీ టెంట్, భద్రతా ఏర్పాట్లతో పాటు పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. గట్టమ్మ దేవాలయ పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పైలాన్ నిర్మాణంతో పాటు ఇతర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆకర్షణీయంగా సుందరీకరించాలని ఆదేశించారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



కొత్త కలెక్టరేట్ సమీక్ష:
అనంతరం కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న పైలాన్ పనుల పురోగతిని చూసి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరం, స్టేట్ బోర్డ్ చాంబర్, జిల్లా కలెక్టర్ చాంబర్ తో పాటు వివిధ కార్యాలయ గదులను పరిశీలించారు. సీఎం పర్యటన నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముందుగా మేడారంలోనే పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్.
ముఖ్యమంత్రి పర్యటనలు భాగంగా ముందుగా మేడారం చేరుకొని సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకోనున్నారు. ఈ సందర్భంగా మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతల ప్రాంగణంలోనీ హెలిప్యాడ్,కమాండ్ కంట్రోల్ రూమ్ లను



జిల్లా కలెక్టర్, బోర్ఖడే హేమంత్ సహదేవ్ రావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పిఓ లెనిన్ వస్సల్ టోప్పో ల తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కలియ తిరుగుతూ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై గుత్తేదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా నిర్మిస్తున్నటువంటి అభివృద్ధి పనులను నిర్దేశితమైనటువంటి సమయంలోగా పూర్తిచేయాలని, మిగిలిపోయిన కాంక్రీట్, గ్రానైట్ రాళ్లను వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. వనదేవతల ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల గార్డెనింగ్, ల్యాండ్ స్కేపింగ్ చేపట్టి మొక్కలు నాటాలని, ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసిన భారీ పీటి బీమ్స్ ను పూలతో ఆకర్షనీయంగా సుందరీకరించాలని, ప్రాంగణమంతా ఆకర్షణీయంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దారని సంబంధిత అధికారులకు సూచించారు.

# పైడిమడుగు గ్రామంలో జలసిరి పనుల పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్



**జగిత్యాల / కోరుట్ల, ఆగస్టు 12:(నవగీతం)** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టిన జలసిరి పనుల పురోగతిని అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజగౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న జలసిరి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల ప్రస్తుత స్థితిగతులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, రైతులకు ప్రయోజనం చేకూరేలా జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో డీఆర్‌డీఓ రఘువరన్, ఎంపీడీవో రామకృష్ణ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర.

జాతీయ స్ఫూర్తిని కొనసాగించాలి..
బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్.



**జగిత్యాల/పెగడపల్లి,ఆగస్టు12,(నవగీతం)** దేశంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తి, జాతీయవాదం,దేశ ప్రజల్లో ఐక్యతను నింపడమే హర్ ఘర్ తిరంగా యాత్ర లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెగడపల్లి మండల కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించారు. బిజెపి నాయకులు కార్యకర్తలు జాతీయ జెండాలు చేతగాని పుర వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు పార్టీలకు అతీతంగా దేశంలోని అన్ని గ్రామాల్లో తిరంగా యాత్ర నిర్వహించి జాతీయ జెండా గౌరవాన్ని కాపాడాలని ప్రతి ఒక్క భారతీయుడు వారి వారి ఇండ్లపై జాతీయ జెండా ఎగరేయాలని స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను స్మరించుకుని వారి త్యాగాలను దేశ ప్రజలకు తెలియజేసేలా దేశవ్యాప్తంగా తిరంగా యాత్ర నిర్వహిస్తుంది అన్నారు. జాతీయ జెండా మన జాతీయ గౌరవానికి ప్రత్యేక మాత్రమే కాదని కోట్లాది భారతీయులను ఒకే తాటిపైకి తీసుకువచ్చే దేశ ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శులు తోడేటి గట్టయ్య కోట మల్లేశం కొత్తూరి బాబు బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల హరీష్ ఓబీసీ మండల అధ్యక్షులు కూన కుమార్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు అజ్మీర ఇంద్రా నాయక్ దళిత మోర్చా మండల అధ్యక్షులు తడగొండ శ్రీనివాస్ మండల నాయకులు చింతకింది కిషోర్,తడగొండ అంజన్న,నేదరి సాయి కృష్ణ, కన్నం పవన్ కుమార్,పూసాల సునీల్,పెద్ది భీరయ్య, గణవేని శేఖర్, పోతుగంటి రాజేశం, బూరుగు నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో తాగునీటి సమస్య రావొద్దు

## నగర ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి

## గౌతమ్‌నగర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, ఆగస్టు 12,(నవగీతం)** కరీంనగర్ నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత, శుద్ధి ప్రక్రియ, సరఫరా పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో ఉన్న మంచినీటి ఫిల్టర్ బెడ్‌ను కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ షర్మిల, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ఫిల్టర్ బెడ్ పనితీరును పరిశీలించారు. నీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్చే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.తాగునీటి సరఫరాపై ఆరా ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలో ప్రస్తుతం తాగునీటి సరఫరా పరిస్థితి, నీటి లభ్యత, ఎక్కడైనా



ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై కలెక్టర్ వివరాలు సేకరించారు. ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎల్‌ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున నగరానికి రోజుకు సుమారు 50 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు పూర్తిస్థాయిలో ఉంటే రోజుకు సుమారు 75 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు.
ఫిల్టర్ బెడ్ల నుంచి నిరంతర సరఫరా మున్సిపల్ ఫిల్టర్ బెడ్‌తో పాటు మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ నుంచి మంచినీటిని శుద్ధి చేసి నగరానికి సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.



నీటి శుద్ధి ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఫిల్టర్ బెడ్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ప్రాంతాలకు సమర్థవంతంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. “నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. సరఫరాలో ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలి అని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ ఈఈ లచ్చిరెడ్డితో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయ హుండీ లెక్కింపు..రూ.1.62 కోట్ల ఆదాయం



**కొడిమ్యాల, ఆగస్టు 12.( నవగీతం)** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో 13 హుండీలను 80 రోజుల అనంతరం బుధవారం లెక్కించారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి, ఉప కమిషనర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శ్రీ లలిత సేవా ట్రస్ట్ ప్రతినిధుల సహకారంతో హుండీలను విప్పి లెక్కింపు చేపట్టారు.ఈ లెక్కింపులో హుండీల ద్వారా రూ.1,62,16,621 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.హుండీలలో లభించిన మిశ్రమ వెండి, బంగారాన్ని ప్రత్యేకంగా బ్యాగుల్లో భద్రపరిచి సీల్ చేసి హుండీలో భద్రపరిచారు.అలాగే 133 విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు అధికారులు వెల్లడించారు.హుండీల లెక్కింపు ప్రక్రియను దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమోగిలి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ అంజనా రెడ్డి ఏఈఓ గుండి హరిహరనాథ్, సునీల్ కుమార్, ప్రధాన అర్చకులు డా. జితేంద్ర ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవిస్వామి,స్థానాచార్యులు కపీందర్, పరిశీలకులు అశోక్, శ్రీనివాస్, ధర్మేందర్ పాల్గొన్నారు.అలాగే ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐ సీహెచ్ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుల్, హోంగార్డులు, బ్యాంకు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది హుండీల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొని సహకరించారు. భక్తుల విశ్వాసానికి ప్రతీకగా కొండగట్టు అంజన్న సన్నిధిలో హుండీల ద్వారా రూ.1.62 కోట్లకు పైగా ఆదాయం సమకూరడం విశేషంగా నిలిచింది.

# బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించాలి

**జగిత్యాల, ఆగస్టు12,(నవగీతం)** ప్రజలకు పోలీస్ సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ సిబ్బందితో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. బ్లూ కోల్ట్, పెట్రో కార్స్ సిబ్బంది విజిబుల్ పోలీసింగ్, అత్యవసర స్పందన, నేర నియంత్రణ, నేరస్తులపై నిఘా, కమ్యూనిటీ పోలీసింగ్‌లో కీలక పాత్ర పోషించాలని సూచించారు. హాట్‌స్పాట్‌ల వద్ద పెట్రోల్ వాహనాలను కొద్దిసేపు నిలిపి, అపరిచిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు, కదలికలను నిశితంగా పరిశీలించాలని సూచించారు.ముఖ్యంగా బ్యాంకులు, ఏటీఎంల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.డయల్-112 కాల్స్‌కు తక్షణమే స్పందించాలి: కంట్రోల్ రూమ్, పోలీస్ స్టేషన్, డయల్-112 లేదా ప్రజల నుంచి అత్యవసర సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం, బాధితులు మరియు సాక్షుల నుంచి సమాచారం సేకరించడం, సంఘటనా స్థలాన్ని భద్రపరచడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. బ్యాంకులు, ఏ టి యం ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. రౌడీషీటర్లు, డిసిఎస్,కె డి ఎస్,



అనుమానితులు, ఆస్తి సంబంధిత నేరస్తులు, దొంగసొత్తు కొనుగోలు చేసే వ్యక్తులు, తరచూ నేరాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత పాఠశాలలు, కళాశాలలు, కాలనీలు, రెసిడెంట్ అసోసియేషన్లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో తరచూ కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు.ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల్లో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తులను సకాలంలో గుర్తించి, వేగంగా స్పందించి వారి ప్రాణాలను కాపాడిన బ్లూ కోల్ట్ మరియు పెట్రోల్ కార్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతతో, సమయస్ఫూర్తితో వ్యవహరించి విలువైన ప్రాణాలను కాపాడటం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ యొక్క సమావేశంలో. డీసీఆర్బీ డిఎస్పి రవి కుమార్, బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పాల్గొన్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
గురువారం
13 ఆగస్టు 2026

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**క్షేత్రస్థాయిలో పనుల పురోగతి సంతృప్తికరంగా లేదు... ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించాలి**

**కాంట్రాక్టర్లు, అధికారులు పనుల్లో జాప్యం చేస్తే తగు చర్యలు... అవసరమైతే బ్లాక్‌లిస్ట్ చేయాలి**

**రోళ్లవాగు షట్టర్ పనులు ఆగస్టు నెలాఖరులోగా... అక్కేపల్లి లిఫ్ట్ పనులు జనవరి 2027 నాటికి పూర్తి చేయాలి**

**ప్రతి గుడిసెకు ఇల్లు... అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు అందించాలి**

**ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ తో కలిసి వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష**





**జగిత్యాల, ఆగస్టు 12,(నవగీతం)** ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పురోగతి ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించుకుని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పనులను అనవసరంగా జాప్యం చేయవద్దని, కాంట్రాక్టర్లు సహకరించకపోతే వెంటనే చర్యలు తీసుకుని అవసరమైతే బ్లాక్‌లిస్ట్ చేయాలని స్పష్టం చేశారు.మంజూరైన అన్ని పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, రానున్న రోజుల్లో అభివృద్ధి పనుల్లో స్పష్టమైన మార్పు ప్రజలకు కనిపించాలని అన్నారు. సబ్ ప్లాన్ నిధులతో చేపట్టే రూ.5 లక్షల వరకు ఉన్న పనులను ఆలస్యం చేయకుండా స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో వెంటనే ప్రారంభించాలని సూచించారు.

ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి పట్టణంలో చేపట్టాల్సిన పనులకు ముందుగానే ప్రణాళిక రూపొందించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రోళ్ల వాగు షట్టర్ పనులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని, అక్కేపల్లి లిఫ్ట్ పనులను జనవరి 2027 నాటికి పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పెండింగ్ బిల్లుల వివరాలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని, పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు.ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణ పనులను సీజన్ ప్రారంభానికి ముందే ప్రణాళికాబద్ధంగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. యశ్వంతరావు పేట, రంగధాంపల్లి చెరువుల పనులకు సంబంధించిన అంచనాలను త్వరగా ఆమోదించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కన్నంపల్లి లింక్ కాలువకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ చెల్లింపులను త్వరలో పరిష్కరించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ధర్మపురిలో రూ.3.14 కోట్లతో అభివృద్ధి చేస్తున్న కోరండపల్లి చెరువు పనులు ప్రస్తుతం 35 శాతం పూర్తయ్యాయని, బండ్ ఏర్పాటు, స్టోన్ పిచింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పునరుద్ధరణ పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి వచ్చే జూన్ 2027 నాటికి చెరువును నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ధర్మపురిలో తొలి దశలో 2,756 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 2,462 ఇళ్లకు మార్కింగ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులను అధికారులు నిరంతరం సంప్రదించాలని, ఇల్లు నిర్మించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన ఇతర లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ధర్మపురిలో 617 ఇళ్ల పూర్తయ్యాయని, 1,295 ఇళ్లు ఫినిషింగ్ దశలో ఉన్నాయని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలపై కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. రెండో దశలో ధర్మపురి ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని, ప్రతి గుడిసెకు ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గంలో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో రూ.463 కోట్ల విలువైన 26 పనులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో రూ.19 కోట్ల బిల్లులు చెల్లించగా, రూ.11 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. 10 పనులు పూర్తయ్యాయని, 12 పనులు పురోగతిలో ఉండగా, 2 పనులు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించాలని, అవసరమైన చోట కార్మికుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గత సంవత్సరం చేపట్టిన, ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.153 కోట్ల విలువైన 396 పనులు మంజూరు కాగా, రూ.31 కోట్ల విలువైన 96 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ.జీ.ఎస్, కింద రూ.18 కోట్ల విలువైన 296 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు రూ.4.6 కోట్ల మేర ఖర్చు జరిగిందని, గ్రౌండింగ్ అయిన అన్ని పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ధర్మపురి పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.12.85 కోట్లతో 8 అభివృద్ధి పనులు చేపట్టగా 5 పనులు పూర్తయ్యాయని, మరో పని ఫినిషింగ్ దశలో ఉందని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ టెండర్ దశలో ఉండగా, ప్రవేశ ద్వారాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు.ధర్మపురి పట్టణ తాగునీటి సరఫరా కోసం అమృత్ 2.0 కింద రూ.23 కోట్లతో చేపట్టిన పనుల్లో 22.2 కిలోమీటర్ల పైప్‌లైన్ లో 82 శాతం, 900 గృహ కనెక్షన్ల లో 77 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ పనులను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీజీఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో మొత్తం 29 పనులకు రూ.234 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా, ఇందులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్లు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలలు, మరమ్మతులు, భావిత కేంద్రాలకు సంబంధించిన 16 పనులు పూర్తయ్యాయని వివరించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజ గౌడ్, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంపిడిఓ లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.వి.టి.మిర్చి బాండ్లలో ఆదివాసీ గ్రామాలకు అన్యాయం.



**ములుగు,ఆగష్టు12,(నవగీతం):** వాజేడు మండలంలోని కృష్ణాపురం, కడేకల్ మరియు టేకుల గూడెం లాంటి పూర్తిగా ఆదివాసీలు ఉన్న గ్రామాలను విస్మరించి, ఐదో షెడ్యూల్డ్ ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ గిరిజనేతరుల గ్రామాలకు మిర్చి ఏ వి టి బాండ్లు ఇవ్వడాన్ని ఆదివాసీ నవనిర్మాణ సేన వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు తీవ్రంగా వ్యతిరేకించారు. అర్హులైన రైతుల పట్ల నిర్లక్ష్యం: కృష్ణాపురం, కడేకల్ టేకులగూడెం గ్రామాల్లో వందలాది ఆదివాసీ కుటుంబాలు మిర్చి సాగుపై ఆధారపడి జీవిస్తున్నాయని, అలాంటి వారికి మద్దతుగా నిలవాల్సిన ఏ వి టి మిర్చి బాండ్లను పక్కన పెట్టడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదో షెడ్యూల్డ్ ఏజెన్సీ పరిధిలోని ఈ గ్రామాల్లో వనరులు, కంపెనీ ఒప్పందాలు, రాయితీలపై మొదటి హక్కు స్థానిక గిరిజనులదే, కానీ ఏ వి టి ప్రతినిధులు లేదా స్థానిక అధికారులు గిరిజనేతరులకు ప్రాధాన్యత ఇచ్చి చట్టాన్ని ఉల్లంఘి స్తున్నారని ఏ ఎన్ ఎస్ మండల అధ్యక్షుడు ఆరోపించారు. ఇటువంటి చట్టఉల్లంగ చర్యల వలన కృష్ణాపురం, కడేకల్,టేకులగూడెం గ్రామాల ఆదివాసీ రైతులు కంపెనీల నుండి వచ్చే రాయితీలు, లాభదాయకమైన కొనుగోలు ఒప్పందాలను కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారనీ అన్నారు.అధికారులు వెంటనే కృష్ణాపురం, కడేకల్ టేకుల గూడెం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అర్హులైన గిరిజన రైతుల వివరాలను సేకరించి, ఏ.వి.టి మిర్చి బాండ్లను తక్షణమే ఈ మూడు గ్రామాల ఆదివాసీ రైతులకు అందజేయాలనీ కోరారు. లేనియెడల ఈ వివక్షను ఇలాగే కొనసాగిస్తే ఐ టిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం ముట్టడితో పాటు వాజేడు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున గిరిజన ఉద్యమాన్ని చేపడతామని ఆదివాసి నవ నిర్మాణ సేన అధ్యక్షుడు మొడెం నాగరాజు సంబంధిత అధికారులను హెచ్చరించారు.

# ధ్యానంతో ఏకాగ్రత.. మానసిక ప్రశాంతత

## ప్రగతి హైస్కూల్లో విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానం



**రాయికల్ ,ఆగస్టు 12 (నవగీతం):** విద్యార్థుల్లో ఏకాగ్రత, మైండ్‌ఫుల్‌నెస్, మానసిక ప్రశాంతతను పెంపొందించేందుకు రాయికల్‌లోని ప్రగతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో 9వ,10వ తరగతి విద్యార్థులకు ధ్యాన విద్యార్థి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానంపై అవగాహన కల్పించి, ధ్యాన సాధన చేయించారు. ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతోపాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఆలోచనలను క్రమబద్ధీకరించుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, మైండ్‌ఫుల్‌నెస్‌ను పెంపొందించుకోవడంలో ఎంతో దోహదపడుతుందని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సుతో చదువుపై దృష్టి కేంద్రీకరించేందుకు ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో విద్యా ప్రగతితోపాటు మానసిక వికాసం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు నిత్యం ధ్యానం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, ధ్యాన కేంద్రం ప్రతినిధులు శైలజ, లత, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి --- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు**









**జగిత్యాల, ఆగస్టు12,(నవగీతం)** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్‌షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ అమలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం ,ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో నేర నిర్ధారణ రేటు పెంచేలా కృషి చేయాలి అన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ , చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్‌లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూవివాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,రాములు, రవికుమార్ ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీనివాస్,కరుణాకర్, రాజ్ కుమార్,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వేణు, సైదులు,ఎస్.ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలి

**రాయికల్,ఆగస్టు12,(నవగీతం)** సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ సభ్యులు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రపరచారు.సమాజ సేవలో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాము అన్నారు.అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయానికి కాంపిటేటివ్,పఠన పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,బొడ్డం అంజిరెడ్డి,బొమ్మకంటి నవీన్,ఆడెపు రాం ప్రసాద్,గంట్యాల ప్రవీణ్,పులి రమేష్, గ్రంథాలయ నిర్వాహకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# నశాముక్త భారత్.. నశాముక్త తెలంగాణే లక్ష్యం

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:**

**వసుధైక, మా కేథినేని ఫౌండేషన్లు**

**హైదరాబాద్:** నశాముక్త భారత్, నశాముక్త తెలంగాణ నినాదంతో వసుధైక ఫౌండేషన్, మా కేథినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సంస్థల సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈగిల్ ఫోర్స్, ఓం శాంతి, రెడ్‌క్రాస్, బ్రహ్మకుమారీస్, ఈగిల్ టాస్క్‌ఫోర్స్, మిలీనియం నవభారత్ నిర్మాణం, యూ ఫార్మర్స్, బ్రెయిన్ కోర్ట్, ది లా మిత్రా తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు అమీర్ పేట్ మాజీ కార్పొరేటర్ కేతినేని సరళ, అతిథులు ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణులు, ఈగిల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు లతో కలిసి మాట్లాడుతూ...

నవగీతం
తెలుగు దినపత్రిక
గురువారం
13 ఆగస్టు 2026

## ఊరంతా గుంతల పూడ్చివేతకు శ్రీకారం



**మల్లాపూర్, ఆగస్టు 12 (నవగీతం):** మల్లాపూర్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలమయమైన రహదారులను చదును చేసి, గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ పాలకవర్గ సభ్యులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ.. మల్లాపూర్‌లో ఎక్కడ చిన్న గుంతలు ఉన్నా వాటిని పూడ్చివేయడంతో పాటు, దారులన్నింటినీ ట్రాక్టర్‌తో చదును చేయిస్తున్నామని తెలిపారు. "స్వచ్ఛ మల్లాపూర్" సాధనకు గ్రామస్థులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి వార్డు సభ్యులు ముష్కరి రమేష్ అరికుప్పల రాజాం మహమ్మద్ షబ్బీర్, ఎనిగంటి నరేష్ శనిగారపు లావణ్య నరేష్ ఆల్లే లత చంద్రయ్య ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గుంతల పూడ్చివేత, రహదారుల చదును కార్యక్రమాన్ని చేపట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని పలువురు గ్రామస్థులు అభినందించారు.



## ప్రయాణ ప్రాంగణం ను సందర్శించిన డిపో మేనేజర్

**మల్లాపూర్, ఆగస్టు12,(నవగీతం)** మల్లాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ను మెట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి.హరి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆహ్వానం మేరకు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ప్రయాణ ప్రాంగణంలోని గుంతలు పూడ్చి వేయించామని,అలాగే విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్ సమస్యలు తీర్చాలని,అదనం గా ఒక ట్రిప్ బస్ నడిపించాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని డిపో మేనేజర్ హరి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో టి.ఐ.త్రీ నాగన్న, వార్డు సభ్యులు మహమ్మద్ షబ్బీర్,నాయకులు ఎదులపురం శంకర్, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18 నుంచి కేబీఆర్ పార్క్ చుట్టూ వన్ వే విధానం

**ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్**

**హైదరాబాద్** హైదరాబాద్లో కేబీఆర్ పార్క్ చుట్టూ వన్వే విధానం ఆగస్టు 18 నుంచి అమలు లోకి కానుందని నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడుతూ హెచ్ సిటీ తిబిఎ ప్రాజెక్ట్ పనుల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నాం. కేబీఆర్ చుట్టూ ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకే వన్వే. ఇప్పటికే రెండుసార్లు పైలట్ ట్రయల్స్ నిర్వహించామని అన్నారు. ఏప్రిల్ 5, జూన్ 21న పైలట్ ట్రయల్స్ నిర్వహణ జరిగింది. కీలక ప్రాంతాల్లో రోడ్ మార్కింగ్లు,సైన్ బోర్డులు వుంచాం. నాలుగు షిఫ్టుల్లో ట్రాఫిక్ సిబ్బంది మోహరింపు వుంటుంది. సిసిటీవీలతో 24 గంటలూ ట్రాఫిక్పై నిఘా వుంటుంది. డ్రోన్లతో రియల్టైమ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేస్తామని అన్నారు. గూగుల్ మ్యాప్స్, నావిగేషన్ రూట్లలోనూ మార్పులు చేసాం. దాదాపు రెండేళ్ల పాటు వన్వే విధానం అమలు లో వుంటుంది. రాంగ్సైడ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు వుంటాయి. కొత్త ట్రాఫిక్ విధానానికి వాహనదారులు సహకరించాలని అన్నారు.

## పాల్వంచలో ఒకేరోజు రెండు చోరీలు..

**లబోదిబోమంటున్న పట్టణవాసులు..**

**ఐదు తులాల బంగారం, రూ.30 వేల నగదు అపహరణ..**

**మార్కెట్ లో నాలుగు ఏసీలు చోరీ...**

**పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పాల్వంచ పట్టణంలో ఒకేరోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో దొంగతనాలు జరిగిన ఘటన ప్రజల్లో ఒక్కసారిగా భయాందోళన రేపింది. పట్టణంలోని ఒడ్డుగూడెం ప్రాంతంలో ఓ ఇంట్లో చొరబడిన గుర్తుతెలియని దుండగులు సుమారు ఐదు తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.30 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మరోవైపు పట్టణంలోని మార్కెట్ పరిధిలో నాలుగు ఏసీ మిషన్ లు చోరీకి గురైనట్లు కేసు నమోదైంది. వాణిజ్య సముదాయం లేదా సంబంధిత ప్రాంగణంలో అమర్చిన ఏసీ యూనిట్లను రామవరం కు చెందిన నలుగురు మహిళల దొంగలు దొంగతనం చేసినట్లు సమాచారం. వారు దొంగతనం చేసిన ఏసీ యూనిట్లను ధ్వంసం చేసి పట్టణంలోని పాత ఇనుప కొట్టులలో అమ్మినట్లు సమాచారం. వాటి విలువ సుమారు రెండు లక్షలు ఉంటుందని అంచనా..ఒకేరోజు పట్టణంలోని వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు జరగడంతో స్థానికుల్లో భయాందోళన మొదలైంది. వరుస చోరీల నేపథ్యంలో రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని మరింత పెంచాలని ప్రజలు కోరుతున్నారు. రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి, సీసీ కెమెరాల ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు తెలుస్తోంది.పట్టణంలో ఎవరైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎప్పటికప్పుడు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని పట్టణ ఎస్సై టి నాగరాజు తెలిపారు

## భజన బృందానికి సన్మానం

**చంద్రుగొండ :** వారం రోజుల క్రితం భద్రాచలంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీలలో పోకలగూడెం భజన భక్త బృందం రెండవ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం పోకల గూడెం గుడి ఆవరణంలో ఆలయ చైర్మన్ మేడిపోయిన లక్ష్మణ్ వారిని సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే పోకలగూడెం భజన బృందం రెండో స్థానం కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి

## ఎస్సారెస్పీ భూములు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు

**హద్దులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, ఆగస్టు 12,(నవగీతం)** శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు సంబంధించిన భూములు ఆక్రమణకు గురికాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.బుధవారం సాయంత్రం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని సప్తగిరి కాలనీలో ఎల్ఎండీ రిజర్వాయర్‌కు సంబంధించి ముంపునకు గురైన ఎస్సారెస్పీ భూములను కలెక్టర్ పరిశీలించారు. ఆయా భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూముల విస్తీర్ణం, హద్దులు, ప్రస్తుత పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సారెస్పీకి సంబంధించిన భూములు కబ్జాలు, అక్రమ ఆక్రమణలకు గురికాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూముల హద్దులను స్పష్టంగా గుర్తించి, రికార్డులను క్షేత్రస్థాయి వివరాలతో సరిపోల్చుకోవాలని సూచించారు.విఎస్సారెస్పీ భూముల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆక్రమణలకు అవకాశం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ షర్మిల కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ రాజేష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## రాబోవు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

**జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్, పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు**





**జగిత్యాల,ఆగస్టు12,(నవగీతం)** ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జగిత్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు తదితర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్ మరియు శిక్షణ పొందిన పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ప్రజలు తమ పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలు, బ్యాగులు, పార్సిళ్లు లేదా ఇతర వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి సూచించారు. అనుమానాస్పద వస్తువులను స్వయంగా పరిశీలించకుండా, వాటికి దూరంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు.ఈ తనిఖీల్లో, బాంబ్ డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిలాద్ ఉల్ నబీ పండుగ నేపథ్యంలో పాంచజన్య సభ వాయిదా

**ఆగస్టు 31న నిజామాబాద్‌లో పాంచజన్య సభ**

**సభ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఏర్పాట్లపై చర్చ**




**మెట్ పల్లి,ఆగస్టు 12,(నవగీతం)** మిలాద్ ఉల్ నబీ పండుగ ఉన్న నేపథ్యంలో ఆగస్టు 26న నిర్వహించాల్సిన పాంచజన్య సభను ఆగస్టు 31కి వాయిదా వేసినట్లు తెలంగాణ రక్షణ సేన నిర్వాహకులు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సభ తేదీని మార్చినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాంచజన్య సభను విజయవంతం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి పాంచజన్య సభ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.సభను విజయవంతంగా నిర్వహించడం, ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించడం, సభకు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయడం వంటి అంశాలపై కార్యకర్తలతో చర్చించారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పాంచజన్య సభ విజయవంతానికి కృషి చేయాలని డాక్టర్ రఘు సూచించారు.ఆగస్టు 31న జరిగే సభకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను మరింత వేగవంతం చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో అజార్ భాయ్‌తో పాటు తెలంగాణ రక్షణ సేనకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రాయికల్,ఆగస్టు 12 (నవగీతం)** రాయికల్ మండలం మహితాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ కోరిక మేరకు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళి 5వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు. నిరుపేద అయిన దుమల రవి శవానికి మహితాపూర్ గ్రామ పంచాయతీ,కుల సంఘం ఆధ్వర్యంలో అంత్యక్రియలు ఏర్పాటు చేసారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ వార్డు ను పరిశీలించిన ఎమ్మెల్యే జగిత్యాల పాత బస్టాండ్ ఆసుపత్రి లో జ్వరం,దగ్గు,బీపీ,షుగర్,వాంతులు,విరేచనాలు,కీళ్ల నొప్పులు,బొక్కల సంబంధించి వైద్యులు అందుబాటులో ఉన్నారు.ప్రజలు వైద్య సేవలను ఉపయోగించుకోవాలి అన్నారు.త్వరలో ట్రామా సెంటర్ అందుబాటులోకి రానుందని అన్నారు. వెంట ఆర్.ఎం.పి విజయ్ రెడ్డి,నాయకులు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,కూతురు శేఖర్,ముతులపురం శేఖర్,గంగాధర్,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

**తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల వినతి**



**కొడిమ్యాల,ఆగస్టు 12 (నవగీతం)** విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు ఎస్ పి సి.) పిలుపు మేరకు కొడిమ్యాల మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు విద్యా రంగానికి సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్- టి ఎస్ ఎం ఎస్ టి ఎఫ్.జిల్లా సభ్యులు రాజేశం, విజయ్ కుమార్, మల్లేశం,టి ఎస్ యు టి ఎఫ్.మండల అధ్యక్షుడు నిషాని మహేందర్ స్వేరో, ఉపాధ్యక్షురాలు శరణ్య,టీ పి టీ ఎఫ్.మండల అధ్యక్షుడు డేనియల్, ప్రధాన కార్యదర్శి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు తక్షణమే మరమ్మతులు

**అవసరమైన మౌలిక వసతులు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలి**

**ఆరెపల్లిలో ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, ఆగస్టు 12 (నవగీతం):**కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఆరెపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అవసరమైన మరమ్మతు పనులను తక్షణమే చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం రాత్రి ఆరెపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కలెక్టర్ చిత్రా మిశ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ షర్మిల, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ రెవెన్యూ అధికారులతో కలిసి ఇళ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, ప్రస్తుత పరిస్థితి, మిగిలి ఉన్న పనులు, అవసరమైన మరమ్మతులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లలో ఎక్కడెక్కడ మరమ్మతులు అవసరమో గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనులు చేపట్టిన సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులను పిలిపించి ఇళ్ల ప్రస్తుత పరిస్థితిపై పూర్తి వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన చోట నాణ్యతతో కూడిన మరమ్మతులు చేపట్టి ఇళ్లను త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.
అలాగే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు విద్యుత్, నీటి సరఫరా, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇళ్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉండకుండా అవసరమైన పనులను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001.
Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184.
Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.